ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

ప్రజా కలం

Published From Nizamabad

PRGI No.TELTEL/2010/33275

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
5 Lines Rs.250 only
&
Public Notice Advertising
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

బుధవారం | 23-09- 2026 | సంపుటి: 17, సంచిక: 172, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ



దళితులు, గిరిజనులకు భరోసా

ప్రభుత్వ పథకాలు.. కార్యక్రమాల్లో పెద్దపీట

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ బాధితులకు సత్వర న్యాయం

హైలెవెల్ కమిటీ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 22 (ప్రజాకలం) :

దళితులు, గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని, ఎస్సీ ఎస్టీలపై అణిచివేతను అధిగమించేందుకు రాజకీయా లకు అతీతంగా అందరూ కలిసి పని చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం-1989 అమలుపై రాష్ట్ర స్థాయి ఉన్నత నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్రంలో చట్టం అమలు, నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, న్యాయస్థానాల్లో విచారణ, కేసుల పరిష్కారం, బాధితులకు అందుతున్న ఆర్థిక సహాయం, పునరావాస చర్యలను ముఖ్యమంత్రి సమీక్షించారు. కేసుల విచారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయస్థానాలు, మొబైల్ కోర్టుల పనితీరుతో పాటు చట్టంపై చేపడుతున్న అవగాహన కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013 ఫిబ్రవరి 11న అప్పటి ముఖ్యమంత్రి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి ఉన్నత నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరగడం ఇదే తొలిసారి. ఈ సమావేశంలో సీఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, కడియం కావ్య, ఎమ్మెల్యేలు తోట లక్ష్మీకాంతరావు, వేడిమవల్లి నత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, మందుల సామేల్, మట్టా రాగమయి, వెడ్మ బొజ్జు, మురళీ నాయక్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ బాబు, ఎస్సీ కమిషన్ సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో క్రమంగా అయిదేండ్లలో ఎస్సీ ఎస్టీలపై అట్రాసిటీ కేసులు తగ్గుముఖం పట్టాయని అధికారులు వివరించారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో, ప్రధానంగా 73 గ్రామాల్లో ఎక్కువ కేసులు నమోదవుతున్నాయని నివేదించారు. అక్కడ పోలీసు విభాగం ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరముందని తెలిపారు. జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీల మీటింగ్ లు క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం కింద బాధితులకు చెల్లించాల్సిన నష్ట పరిహారాన్ని వెంటనే చెల్లించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. బడ్జెట్ కేటాయింపులతో ముడిపెట్టకుండా గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు విడుదల చేయాలన్నారు. అట్రాసిటీ ఘటనల్లో బాధితుల పట్ల ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందించాలని, వారికి సకాలంలో నష్టపరిహారం, సహాయం, పునరావాసం అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఇటీవల షాబాద్ హత్యల కేసు, తుక్కుగూడలో నర్సుపై హత్యాచారం కేసులను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించి, బాధిత కుటుబాలకు సత్వర న్యాయం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. దళితులు, గిరిజనులు, ఆదివాసీలకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతి ప్రభుత్వ పథకం, కార్యక్రమంలో వారికి తగినంత ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. దళితులు, గిరిజనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటినుంచో సొంత బిడ్డల్లా ఆదరించిందని, అందుకే పల్లెపల్లెనా ఇప్పటికీ ఇందిరమ్మను తలుచుకుంటున్నారని చెప్పారు.

తరువాయి 2వ పేజీలో...





ఆదిలాబాద్ రిమ్స్‌లో అగ్నిప్రమాదం

ముగ్గురు పసికందుల మృతి

షార్ట్ సర్క్యూట్‌తో పేలిన ఏసీ యూనిట్

నవజాత శిశువుల సంరక్షణ వార్డులో ఘటన

పరిశీలించిన మంత్రి రాజనర్సింహా

ఆదిలాబాద్,సెప్టెంబర్ 22 (ప్రజాకలం) :

ఆదిలాబాద్ రిమ్స్‌లో సోమవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో రోజుల వయస్సున్న ముగ్గురు శిశువులు మృతిచెందారు. నవజాత శిశువుల సంరక్షణ వార్డులో సోమవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్‌వల్ల ఏసీ యూనిట్ పేలిపోవడంతో అగ్ని ప్రమాదం జరిగింది. దీంతో ఒక్కసారి వార్డులో దట్టమైన పొగ కమ్ముకోవడంతో ఊపిరాడక ముగ్గురు శిశువులు మృతి చెందారు. అర్ధరాతి ఒక్కసారిగా బాధితుల హాహాకారాలతో రిమ్స్ దద్దరిల్లింది. ఘటన జరిగిన సమయంలో వార్డులో 27 మంది శిశువులు చికిత్స పొందుతున్నట్లు సమాచారం. దీంతో తమ పసి కందులను తీసుకుని తల్లిదండ్రులు బయటకు పరుగులు తీశారు. అప్రమత్తమైన సిబ్బంది అద్దాలు పగులగొట్టి మిగతా శిశువులను సురక్షితంగా బయటకు తీశారు. అస్వస్థకు గురైన చిన్నారులను వివిధ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. ఘటన స్థలాన్ని రాత్రి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ లు సందర్శిం చి ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. సహాయక చర్యలను పర్యవేక్షించారు. మంగళ వారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజన ర్సింహా ఆస్పత్రిని సందర్శించారు. హుటా హుటిన ప్రత్యేక హెలికాప్టర్‌లో ఆదిలాబాద్‌కు చేరుకున్నారు.

తరువాయి 2వ పేజీలో...

గణేశ నిమజ్జనం వేళ..

బార్లు, వైన్ షాప్‌ల బంద్

మద్యం మత్తులో విఘాతం కలిగించేవారిపై పోలీసు నిఘా


హైదరాబాద్, సెప్టెంబర్ 22 (ప్రజాకలం) :

గణేశ నిమజ్జన శోభాయాత్రను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు



మద్యం విక్రయాలపై పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. నిమజ్జనం వేళ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అన్ని వైన్ షాపులు, బార్లు, క్లబ్‌లను మూసివేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆంక్షల ప్రకారం.. తెలంగాణలోని వరంగల్, కరీంనగర్, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో గణేశ్ నిమజ్జనం ప్రారంభమయ్యే బుధవారం ఉదయం 6 గంటల నుంచి గురువారం ఉదయం 6 గంటల వరకు మద్యం దుకాణాలు, బార్లు మూతవడనున్నాయి. నిజామాబాద్‌లో మంగళవారంనాడే వైన్ షాపులు బంద్ చేశారు. ఇక హైదరాబాద్ పరిధిలో శుక్రవారం వైన్ షాపులు బంద్ ఉండనున్నాయి. మద్యం మత్తులో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గణేశ్ విగ్రహాల తుది నిమజ్జనం సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 25న మద్యం దుకాణాలు, బార్లను మూసివేయాలని పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ ఒక ప్రకటనలో ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 25 ఉదయం 6 గంటల నుంచి 26 ఉదయం 6 గంటల వరకు వైన్ షాపులు, కల్లు దుకాణాలు, రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు మూసివేయాల్సి ఉంటుంది. అయితే స్టార్ హోటళ్లలోని బార్లు, రిజిస్టర్డ్ క్లబ్బులకు ఈ ఆదేశాల నుంచి మినహాయింపు ఇచ్చారు.

కలం కౌంటర్



నిమ్స్ అదనపు సూపరింటెండెంట్ అక్రమాస్తులు 100 కోట్లు

ఏసీబీ సోదాల్లో వెల్లడి.. డాక్టర్ నోరి లక్ష్మీభాస్కర్ అరెస్ట్

హైరైజ్ లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీల్లో 3 ఫ్లాట్లు

మణికొండ, కూకట్‌పల్లిల్లో మరో 5 ఫ్లాట్లు

తెలంగాణ, ఏపీల్లో 5 ఇళ్ల స్థలాలు

పలువురికి అప్పులుగా రూ.1.33 కోట్లు

హైదరాబాద్, సెప్టెంబర్ 22 (ప్రజాకలం) :

లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీల్లో ఫ్లాట్లు, అవిగాక పలు అపార్ట్‌మెంట్లలో మరిన్ని ఫ్లాట్లు, స్థలాలు, ఆర్థిక సంస్థల్లో భారీ పెట్టుబడులు, ఖరీదైన కార్లు.. ఓ వైద్యాధికారి ఆస్తుల జాబితా ఇది. వాటి విలువ రూ.100 కోట్లపైనే. నిమ్స్ అదనపు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నోరి లక్ష్మీభాస్కర్ కార్యాలయంతోపాటు నివాసాల్లో సోదాలు జరిపినప్పుడు ఏసీబీ అధికారులు కనుగొన్న ఆస్తుల వివరాలు ఇవి. ఈ నేపథ్యంలో, ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో లక్ష్మీభాస్కర్‌ను అరెస్టు చేశారు. మంగళవారం



ఏసీబీ అధికారులు ఎర్రగడ్డలోని ఆయన నివాసంతోపాటు బంధువులు, స్నేహితులు, బినామీలు, ఇతర సన్నిహితులకు చెందిన మరో ఏడు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. డాక్టర్ లక్ష్మీ భాస్కర్ అక్రమార్జనకు సంబంధించిన వివరాలు భారీగా బయటపడ్డాయి. అక్రమార్జనలో ఎక్కువ భాగాన్ని ఇళ్లు, స్థలాల కొనుగోలు వంటి స్థిరాస్తుల రూపంలోకి మళ్లించడంతో పాటు..అప్పులు ఇచ్చారని,ఆర్థిక సంస్థల్లో పెట్టుబడులు పెట్టారని ఏసీబీ విచారణలో వెల్లడైంది.

తరువాయి 2వ పేజీలో...

వరంగల్ ఎంజీఎంకే చికిత్స అవసరమా?

మొన్న ఆరోగ్యశ్రీ విభాగంలో నేడు ఫిజియోథెరపి విభాగంలో పెచ్చులూడి పడిన వైనం

- వరుస ఘటనలతో ప్రభుత్వ ఆస్పత్రి భద్రతపై ప్రశ్నలు
- బాధితులను పరామర్శించేందుకు ఎం. జి.ఎం. వెళ్లిన బిఆర్ఎస్ నేతలు
- పోలీసులు అడ్డుకునే ప్రయత్నంలో వినయ్ భాస్కర్ చేయికి దెబ్బ
- కన్నీటి పర్యంతమైన మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్





సెప్టెంబర్ 22 వరంగల్:-(ప్రజాకలం)

ఉత్తర తెలంగాణలోనే ప్రముఖ ప్రభుత్వ ఆసుపత్రిగా పేరున్న వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో వరుసగా చోటుచేసుకుంటున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి.

తరువాయి 2వ పేజీలో...

విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం నిరంతరం కృషి


- ప్రభుత్వ విప్ విజయరమణ రావు



పెద్దపల్లి, సెప్టెంబర్ 22 :
(ప్రజాకలంల జిల్లా ప్రతినిధి)

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు పూర్తి అండగా నిలుస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమ ణ రావు తెలిపారు.సుల్తానాబాద్ మండ లం గర్రెపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో హరే రామ కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ అల్పాహార కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారాన్ని స్వీకరించారు.


తరువాయి 2వ పేజీలో...



ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు ఆత్మహత్యయత్నం

- విద్యాశాఖ అధికారి ఒత్తిళ్లతోనే ఆత్మహత్యయత్నమా?
- సమావేశం జరుగుతుండగా జరిగిన ఘటన

8



వైభవంగా జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం

తెలుగు చిత్రాలకు 9 అవార్డులు

గుజరాత్, సెప్టెంబర్ 22 :ప్రతిష్ఠాత్మకమైన 72వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం గుజరాత్‌లో వైభవంగా జరిగింది. రాష్ట్రంలోని స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గుజరాత్‌లో అవార్డు ప్రదానోత్సవం జరగడం ఇదే తొలిసారి. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పలువురు సినీకళాకారులు పురస్కారాలు అందుకున్నారు. ప్రముఖ కన్నడ నటుడు అనంత్ నాగ్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్నారు. మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి, బాలీవుడు నటుడు కార్తిక్ ఆర్యన్ సంయుక్తంగా ఉత్తమ నటుడి అవార్డును అందుకున్నారు. చందూ ఛాపియన్ చిత్రానికి కార్తిక్ ఆర్యన్‌ను, భ్రమయుగం చిత్రానికి మమ్ముట్టిని ఈ అవార్డు వరించింది. కల్కి 2898 ఏడీ ప్రజాదరణ పొందిన ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఉత్తమ చిత్రంగా ఆర్టికల్ 370 నిలిచింది. ఆ చిత్రంలో నటించిన యామీ గౌతమ్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నా రు. అమరన్ చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా రాజ్‌కుమార్ పెరియసామి అవార్డును అందుకున్నారు. ఈసారి తెలుగు సినిమాలు కూడా సత్తా చాటాయి. 'కల్కి 2898'తో



పాటు 'కమిటీ కుర్రోళ్లు', '35.. చిన్న కథ కాదు', 'పుష్ప-2', 'లక్కీ భాస్కర్' సహా పలు చిత్రాలు వివిధ విభాగాల్లో మొత్తం 9 అవార్డులను సొంతం చేసుకున్నాయి. చలనచిత్ర అవార్డుల ప్రదాన కార్యక్రమం సాధారణంగా ఢిల్లీలో విజ్ఞాన్ భవన్‌లో జరుగుతున్న విషయం తెలిసిందే. 1954 నుంచి ఈ వేదికగానే అవార్డు ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 1971లో ఓసారి మాత్రమే చెన్నైలో జరిగింది. ఇక కరోనా సమయంలో రెండేళ్ల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించలేదు.

దళితులు, గిరిజనులకు భరోసా

మొదటి పేజీ తరువాయి...

పేదలకు 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములకు పట్టాలు అందించిన ఘనత మాజీ ప్రధాని ఇందిరాగాంధీదని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఎస్సీ జనాభా దాదాపు 16 శాతం ఉంటే.. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో 31 శాతం మంది లబ్ధిదారులు ఎస్సీలే ఉన్నారన్నారు. ఎస్టీల జనాభా 10 శాతం ఉంటే, వారికి 17 శాతం ఇండ్లను మంజూరు చేశామని వివరించారు. రాష్ట్రంలోని 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి పన్నెండో తరగతి వరకు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణలో 3.48 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, దీనివల్ల దళితులు, గిరిజనులు, ఆదివాసీలు సహా పేద కుటుంబాలకు నాణ్యమైన భోజనం అందుతోందన్నారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీల అవసరాలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తోందన్నారు.

చదువు ఒక్కటే జీవితాలను మారుస్తుందని.. విద్యతోనే సమాజంలో అసమానతలకు, అణిచివేత రుగ్మతలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పిల్లలను చదువుతో పాటు క్రీడలవైపు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వం మీది. మీ సంక్షేమం, అభివృద్ధి కోసమే పనిచేస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీకలుగా నిర్మాణాలు

ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ నిర్మాణాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలుగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతికి ప్రతిరూపాలుగా ఉన్న కాకతీయ కళాతోరణం, రామప్ప ఆలయం, పిల్లలమర్రి దేవాలయం శిల్ప, వాస్తు కళను పరిశీలించి, అవి ప్రతిబింబించేలా నిర్మాణాలు చేపట్టాలని సీఎం సూచించారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణాలపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు నిర్మించే ప్రాంతాల్లో ఉన్న విద్యుత్ లైన్ల మార్పు, వాగుల ప్రవాహం మార్పు, రహదారుల మళ్లింపు, బీఎస్ఎన్ఎల్ లైన్లు, తాగు నీటి సరఫరా లైన్ల మార్పు అంశాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు.

ఆయా అంశాలపై పూర్తి వివరాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. విమానాశ్రయాల కాంపౌండ్ వాల్ సమీపం నుంచి రహదారులు నిర్మించాలని, ఆ రహదారులను సమీప జిల్లా, రాష్ట్ర, జాతీయ రహదారులకు అనుసంధానం చేయాలని సూచించారు.

ఏ శాఖకు ఆ శాఖ విడివిడిగా పనులు చేపడితే, అనేక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. విద్యుత్, ఆర్ అండ్ బీ, తాగు నీటి సరఫరా, నీటి పారుదల శాఖ అధికారులు సమావేశమై బీఎస్ఎన్ఎల్ అధికారులతో చర్చించి, ఏకకాలంలో పనులు సాగేలా చూడాలని సూచించారు. ప్రస్తుత అవసరాలనే కాకుండా భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకొని సమగ్ర ప్రణాళిక రూపొందించుకొని పనులు ముందుకు సాగేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వాగులు, ఇతర నీటి ప్రవాహాలను మళ్లించాల్సి వస్తే, విమానాశ్రయాల ప్రాంగణం లేదా సమీపంలో చెరువులను నిర్మించి, అక్కడి నుంచి ప్రవాహాలను మళ్లించేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. విమానాశ్రయాలకు వచ్చే, వెళ్లే రహదారులు విశాలంగా ఉండడంతో పాటు సమీపంలోని ముఖ్య రహదారులకు అనుసంధానించేలా నిర్మించాలని సీఎం ఆదేశించారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలతో పాటు ఢిల్లీ తెలంగాణ భవన్ నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రతి నిర్మాణంలోనూ తెలంగాణ సంస్కృతి, శిల్ప, వాస్తు కళలకు పెద్దపీట వేయాలని ఆదేశించారు. పలు ఆకృతుల్లో మార్పులను సీఎం సూచించారు. సమీక్షలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, విప్ బీర్ల అయిలయ్య, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, విద్యుత్ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి గంగాధర్, పవర్ గ్రిడ్ ఈడీ డొమన్ యాదవ్, టీజీ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, ఎయిర్ కమోడోర్ రాహుల్ శుక్లా, ఏవియేషన్ డైరెక్టర్ భరత్ రెడ్డి, స్థపతి ఈమని శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ ఎంజీఎంకే చికిత్స అవసరమా?

మొదటి పేజీ తరువాయి...

ఇటీవల ఆరోగ్యశ్రీ విభాగంలో పైకప్పు పెచ్చులు కూలి నలుగురు గాయపడిన ఘటన మరువకముందే మంగళవారం ఫిజియోథెరపీ విభాగంలో మరోసారి పెచ్చులు ఊడి ఇద్దరు గాయపడటం కలకలం రేపింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సిద్ధాంత్ తదితరులు గాయపడిన వారిని పరామర్శించేందుకు ఆసుపత్రికి వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేయడంతో తోపులాట చోటుచేసుకున్నట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ చేయికి దెబ్బ తగలడంతో ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. ప్రజలను పరామర్శించేందుకు వచ్చిన తమను అడ్డుకోవడం ఏమిటని ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్లు బీఆర్ఎస్ వర్గాలు పేర్కొన్నాయి.

ఎంజీఎంలో భద్రతపై ప్రశ్నలు

పెచ్చులు ఊడి రోగులు గాయపడుతున్న ఘటనలు వరుసగా చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ఆసుపత్రి భవనాల భద్రతపై అధికారులు సమగ్ర తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.

నిర్వహణపై విమర్శలు

ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ, వైద్యుల అందుబాటు, అధికారుల పర్యవేక్షణపై కూడా పలువురు విమర్శలు చేస్తున్నారు. పేదలకు ప్రధాన వైద్య ఆధారంగా ఉన్న ఎంజీఎం ఆసుపత్రిలో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. రోగుల ప్రాణాలకు భద్రత కల్పించాల్సిన ఆసుపత్రిలోనే వరుసగా ప్రమాదాలు చోటుచేసుకుంటుండటంతో.. ఎంజీఎంకు అసలు చికిత్స ఎప్పుడు? అనే ప్రశ్న ప్రజల్లో వినిపిస్తోంది.

ఏపీలో రైతుల కేరింతలు..
తెలంగాణలో రైతుల ఆక్రందనలు



ఏపీ సీఎం శ్రీశైలం నీళ్లు కుప్పంకు తీసుకువెళ్లారు..

రైతుల పంటలు ఎండబెట్టి ఉసురుబోసుకుంటున్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన విద్యుత్ ఉత్పత్తిలో 3వ వంతు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు హరీశ్ రావు. రైతులకు 7 నుంచి 8 గంటలు కరెంటు ఇవ్వడం లేదు. థర్మల్ పవర్ స్టేషన్ లో 45 రోజులు బొగ్గు నిల్వలు ఉండాలి.. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు శ్రీశైలం నీళ్లు బేసిన్ కు సంబంధం లేని కుప్పంకు తీసుకువెళ్లారు. రేవంత్ రెడ్డి చేతకానితనాన్ని ఎల్ నినో మీద పెడుతున్నారు. ఏపీ సీఎం శ్రీశైలం నుంచి 700 కిలోమీటర్లు కృష్ణా నదీ జలాలు తీసుకువెళ్తున్నారు.

బేసిన్ కాని బేసిన్ కు చంద్రబాబు నీళ్లు తీసుకెళ్తున్నారు. బేసిన్ లోనే ఉన్న ప్రాజెక్టులకు రేవంత్ రెడ్డి నీళ్లు తీసుకెళ్లడం లేదు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం స్వంత జిల్లా పంటలను ఎండబెడుతున్నారు. ఏపీలో రైతుల కేరింతలు కొడుతుంటే.. తెలం గాణలో రైతుల ఆక్రందనలు వినబడుతున్నా యన్నారు. గులాబీ చొక్కాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని పొంగులేటి అన్నారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రి సీతక్క తల్లిదండ్రులకు పోడు పట్టాలు ఇచ్చామని హరీశ్ రావు గుర్తు చేశారు.. బీఆర్ఎస్ ఒత్తిడి తెస్తే మంత్రులు కర్ణాటక వెళ్తున్నారన్నారు.

హైదరాబాద్ : విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో ప్రభుత్వం ఫెయిల్ అయిందని.. యాదాద్రి పవర్ ప్లాంట్ పూర్తి సామర్థ్యం 4 వేల మెగావాట్లకు 400 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ విజన్‌తో దేశంలో ఎక్కడా లేని విధంగా యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్లాంట్ ను నిర్మించారు. యాదాద్రికి జీ10, జీ11 క్వాలిటీ కోల్ కావాలి. కానీ జీ13,జీ14 క్వాలిటీ కోల్ వాడుతున్నారు. బొగ్గు వాడకంలో నాణ్యతా లోపం ఉంది. కొత్తగూడెంలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఆగింది. భద్రాద్రిలో 540 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఆగింది. 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఉంటే ఈ రోజు బొగ్గు కొరత ఎందుకు ఏర్పడుతుంది. ఈ నిల్వలు ఎక్కడ అని ప్రశ్నించేందుకు నేను క్షేత్ర స్థాయి పర్యటనలకు వెళితే పోలీసులు అడ్డుకున్నారని మండిపడ్డారు. రాష్ట్ర విభజన సందర్భంగా 1600 మెగావాట్ల విద్యుత్ ఎన్.టి.పి.సి ద్వారా ఇస్తామని చెప్పారు. మేము తొలివిడతగా ఎన్టీపీసీ 800 మెగావాట్ల కేంద్రాన్ని స్థాపించేలా చర్యలు తీసుకుని పవర్ తీసుకున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం వద్దు అని ఎందుకు ఖర్చు లేని పనికి ఎందుకు నో చెబుతోంది. మన దగ్గర తయారు అయ్యే సింగరేణి ఉత్పత్తి విద్యుత్ వద్దు అని రాజస్తాన్ ప్రభుత్వంతో పీపీఏ కుదుర్చుకున్నారు. రాజస్తాన్‌కు కరెంటు ఇవ్వాల్సిన అవసరం ఏముంది..? అని ప్రశ్నించారు.

12 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల

ఢిల్లీ: రాజ్యసభలో ఖాళీ కానున్న 12 స్థానాలకు ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇందులో ఉత్తరప్రదేశ్‌లో 10, ఉత్తరాఖండ్‌లో ఒక రాజ్యసభ స్థానానికి ద్వైవార్షిక ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో ఖాళీ అయిన మరో స్థానానికి ఉపఎన్నిక నిర్వహించనున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని రాజ్యసభ స్థానం రుక్మిణి మల్లిక్ రాజీనామాతో 2026 జులై 16న ఖాళీ అయింది. ఈ స్థానానికీ ఇదే షెడ్యూల్ ప్రకారం ఉపఎన్నిక జరగనుంది.

ఎన్నికల షెడ్యూల్ ఇదే..ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను సెప్టెంబర్ 29న విడుదల చేయనున్నారు. నామినేషన్ల దాఖలుకు అక్టోబర్ 6 చివరి తేదీగా ఈసీ నిర్ణయించింది. అక్టోబర్ 7న నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు. అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకునేందుకు అక్టోబర్ 9 వరకు గడువు ఇచ్చారు. అక్టోబర్ 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు.

బ్యాలెట్‌పై ప్రత్యేక నిబంధన..రాజ్యసభ ఎన్నికల్లో బ్యాలెట్‌పై ప్రాధాన్యం గుర్తులను నమోదు చేసేందుకు రిటర్నింగ్ అధికారి అందించే నిర్దిష్ట వైలెట్ రంగు స్కెచ్ పెన్‌ను మాత్రమే ఉపయోగించాలని ఈసీ స్పష్టం చేసింది. ఇతర పెన్నులతో గుర్తులు వేయకూడదని పేర్కొంది.

ముగియనున్న పలువురు నేతల పదవీకాలం..

నవంబర్ 25తో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి సహా పలువురు రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది. వీరిలో ఉత్తర ప్రదేశ్ నుంచి బీజేపీ నాయకులు అరుణ్ సింగ్, గీతా శాక్య, నీరజ్ శేఖర్, బ్రిజ్‌లాల్, బీఎల్ వర్మ, సీమా ద్వివేది, సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు రామ్ గోపాల్ యాదవ్, బీఎస్పీకి చెందిన రామ్జీ గౌతమ్ ఉన్నారు.

సీఎం రేవంత్ చేతకానితనం వల్లే ఆదిలాబాద్ రిమ్స్ ప్రమాదం: కేటీఆర్..



ఆదిలాబాద్ జిల్లా: ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రి ప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించి ముగ్గురు చిన్నారులు మృతిచెందడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు. ఈ ప్రమాదంలో మరో 23 మంది చిన్నారులు గాయపడ్డారని, వారికి వెంటనే మెరుగైన చికిత్స అందించి ప్రాణాలు కాపాడాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఘోర వైఫల్యం వల్లే ఇంత పెద్ద ప్రమాదం జరిగిందని మండిపడ్డారు. అభంశుభం తెలియని పిల్లలు అన్యాయంగా బలైపోయారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ప్రభుత్వ వైద్య రంగాన్ని రేవంత్ రెడ్డి పూర్తిగా విధ్వంసం చేశారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఈ సంఘటనకు ఆయనే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రిమ్స్ ఆస్పత్రిలో నెలకొన్న దుస్థితులపై అనేకసార్లు జిల్లా స్థాయి బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారని తెలిపారు. అయినా మొద్దు నిద్ర వీడని రేవంత్ సర్కార్‌లో కనీన చలనం కనిపించలేదన్నారు. అత్యంత పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిన పిల్లల వార్డులో ప్రభుత్వ పర్యవేక్షణ పూర్తిగా లోపించిందని ఆరోపించారు. కనీస నిర్వహణ లేకపోవడం వల్లే ఈ దురదృష్టకర సంఘటన చోటుచేసుకుందని కేటీఆర్ ఆగ్రహించారు. ఆదిలాబాద్ రిమ్స్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లోని పిల్లల వార్డులు, ఐసీయూలను వెంటనే నిపుణులతో తనిఖీ చేయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. రేవంత్ సర్కార్ చేతకానితనం వల్ల పిల్లలను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు.

ఆదిలాబాద్ రిమ్స్‌లో అగ్నిప్రమాదం

మొదటి పేజీ తరువాయి...

ఎమ్మెల్యే పాయల్ శంకర్, అనిల్ జాదవ్, వైద్యారోగ్య శాఖ కా ర్యదర్శి క్రిష్టినా జడ్ చాంగ్తూ, డీఎంఏ వాణి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి రిమ్స్‌లో ప్రమాదం జరిగిన వార్డు ను పరిశీలించా రు. ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై పూర్తిస్థాయిలో విచారణ చేవట్టాలని అధికారుల ను ఆదేశించారు. ప్రమాదానికి గల కారణాలను రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ ను అడి గి తెలుసుకున్నారు. ప్రమాదంలో సురక్షితంగా బైటపడి వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితులను డైరెక్టర్ మంత్రికి వివరించారు. ప్రమాదంలో మృతి చెందిన శిశువు ల కుటుంబ సభ్యులతో మాట్లాడి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం అన్ని విధా ల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం రిమ్స్ డైరెక్టర్ ఛాంబర్ లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రిమ్స్ ఘటనలో ముగ్గురు నవజాత శిశువు లు మృతి చెందడం బాధాకరమని అన్నారు. ప్రభావిత చిన్నారులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. అవసరమైన చోట స్థానిక ప్రైవేట్ ఆస్పత్రుల సహకారాన్ని కూడా తీసుకున్నట్లు వెల్లడించారు. రిమ్స్‌మలో మాతా, శిశు సంరక్షణ సేవలను మరింత బలోపేతం చేసేందుకు 150 పడకల మదర్ అండ్ చైల్ హెల్త్ భవనాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం రిమ్స్‌లో సుమారు 800 పడకలు ఉన్నాయని, అదనంగా 150 పడకల ఎంసిఎచ్ భవనం ఏర్పా టు చేయడం ద్వారా రిమ్స్‌ను సుమారు 950 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు.

అగ్ని ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ కోసం నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలను కమిటీ పరిశీలిస్తుందని చెప్పారు. ఎలక్ట్రికల్ సేఫ్టీ, ఫైర్ సేఫ్టీ, సివిల్ స్ట్రక్చర్ సేఫ్టీ ఆడిట్లను నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ఘటనపై బాధ్యతారాహిత్యం బయటపడినా వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం నిరంతరం కృషి

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు ఉదయాన్నే పనులకు వెళ్లడం వల్ల విద్యార్థులు అల్పాహారం లేకుండా పాఠశాలలకు వచ్చే పరిస్థితిని గమనించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిల్లల ఆరోగ్యం,వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వారానికి ఆరు రోజుల పాటు ఇడ్లీ,సాంబార్,పూరీ,ఆలూ కుర్మా,దోస,ఉప్మా,మిల్లెట్ ఇడ్లీ,బోండాతో పాటు క్రమం తప్పకుండా పాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.70 కోట్లు వెచ్చించి కాంపౌండ్ వాల్స్,నూతన భవనాలు,మరుగుదొడ్లు,ఆధునీకరణ పనులు పూర్తి చేశామని,విద్యా ప్రమాణాలు మెరుగుపడటంతో ప్రైవేట్ విద్యార్థులు కూడా ప్రభుత్వ బడుల్లో చేరుతున్నారని అన్నారు. అలాగే రూ.200 కోట్లతో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణంలో ఇప్పటికే పిల్లర్ల పనులు పూర్తయ్యాయని,ఏడాదిలో పనులు పూర్తి చేసి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ విద్యార్థులకు ఒకే ప్రాంగణంలో సమగ్ర విద్యనందిస్తామని తెలిపారు.

రానున్న రోజుల్లో ఓదెలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇస్తూ,గర్రెపల్లి పాఠశాలలో ఓపెన్ జిమ్,వాకింగ్ ట్రాక్ ఏర్పాటుతో పాటు గ్రామాభివృద్ధికి కృషి చేస్తుమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్,మార్కెట్ కమిటీ చైర్మన్,సింగిల్ విండో చైర్మన్,ప్రజాప్రతినిధులు,ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు,విద్యార్థులు పాల్గొన్నారు.

నిమ్స్ అదనపు సూపరింటెండెంట్ అక్రమాస్తులు 100 కోట్లు

మొదటి పేజీ తరువాయి...

జాగ్వార్‌తో పాటు ఖరీదైన కార్లు అతడి వద్ద ఉన్నాయని తెలిసింది. అత్యంత విలాసవంతమైన జీవితాన్ని గడిపే లక్ష్మీ భాస్కర్ అక్రమాలపై ఇటీవలే విజిలెన్స్ అధికారులు ప్రభుత్వానికి నివేదిక అందచేసినట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఏసీబీ సోదాలు జరిగినట్లు తెలుస్తోంది. సోదాల వివరాలను ఏసీబీ డైరక్టర్ జనరల్ చారుసిన్హా ఓ పత్రికా ప్రకటనలో వెల్లడించారు. నానక్‌రాంగూడలోని హైరైజ్డ్ గేటెడ్ కమ్యూనిటీలో నాలుగు బెడ్‌రూంల ఫ్లాట్, కూకట్‌పల్లిలోని ఓ హైరైజ్ గేటెడ్ కమ్యూనిటీలో 2 ట్రిపుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్లు, మణికొండ, పేట్‌బషీరాబాద్, కూకట్‌పల్లిలో 5 డబల్‌బెడ్ రూమ్ ఫ్లాట్లు, యాదాద్రి, నందిగామ, శామీర్‌పేటలో 4 ఇళ్ల స్థలాలు, విశాఖపట్నంలో 800 గజాల ఇంటి స్థలం వంటి స్థిరాస్తులను ఏసీబీ అధికారులు గుర్తించారు. లక్ష్మీ భాస్కర్ బ్యాంకు ఖాతాల్లో రూ.41 లక్షల నగదు ఉంది. పోస్టాఫీసు, మ్యూచువల్ ఫండ్స్, ప్రైవేట్ ఆర్థిక సంస్థల్లో ఆయన రూ.76.55 లక్షల పెట్టుబడులు పెట్టారు. ఇంట్లో 517.8 గ్రాముల బంగారు ఆభరణాలు ఉన్నాయి. జాగ్వార్‌తో పాటు నాలుగు ఖరీదైన కార్లు, రాయల్ ఎన్‌ఫీల్డ్, యాక్టివా, యమహాతో పాటు నాలుగు ద్విచక్ర వాహనాలు, ఇంట్లో రూ.5లక్షల విలువైన గృహోపకరణాలను గుర్తించామని ఏసీబీ అధికారులు తెలిపారు. ఓ ఫ్లాట్ కొనుగోలు చేసేందుకు లక్ష్మీభాస్కర్ రూ.1.30కోట్లు పెట్టుబడి పెట్టారని, పలువురికి రూ.1.33 కోట్లు చేతి అప్పులుగా ఇచ్చారని, ఇప్పటి వరకు గుర్తించిన ఆస్తుల విలువ డాక్యుమెంట్ల ప్రకారం రూ.6.13 కోట్లుగా ఉందని, మార్కెట్ విలువ రూ.100కోట్లు పైన ఉండవచ్చని అధికారులు వెల్లడించారు.

నిమ్స్‌లో కీలక బాధ్యతల్లో..

డాక్టర్ లక్ష్మీ భాస్కర్ ప్రస్థానం నిమ్స్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా మొదలైంది. గత ఫిబ్రవరిలో హెచ్ఓడీగా పదోన్నతి పొందారు. నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాహుల్ దేవ్‌రాజ్ గత నెలలో లక్ష్మీభాస్కర్‌ను హెచ్ఓడీ బాధ్యతల నుంచి తొలగించారు. లక్ష్మీభాస్కర్ ఏళ్ల తరబడి కీలకమైన పరిపాలన విభాగంలో ఉంటూ, పలు అక్రమాలకు పాల్పడుతున్నారని గతంలోనే విమర్శలు వచ్చాయి. 2003లో డాక్టర్ లక్ష్మీభాస్కర్ ఒక రోగి వద్ద నుంచి డబ్బులు తీసుకుంటుండగా నాటి నిమ్స్ డైరక్టర్ కాకర్ల సుబ్బారావు స్వయంగా పట్టుకుని సస్పెండ్ చేశారని, తర్వాత ఉద్యోగం నుంచి కూడా తొలగించారని నిమ్స్ వర్గాల ద్వారా తెలుస్తోంది. 2006లో నాటి ముఖ్యమంత్రికి సన్నిహితుడైన నాయకుడి ద్వారా సిఫారసు చేయించుకుని లక్ష్మీభాస్కర్ మళ్లీ నిమ్స్‌లో ఉద్యోగంలో చేరారని సమాచారం. అప్పటి నుంచి పరిపాలన విభాగాన్ని ఆయన వదలలేదు. అన్‌స్కిల్డ్ కార్మికుల నియామకాల్లో లక్ష్మీ భాస్కర్ చేతివాటం చూపినట్లుగా విజిలెన్స్ విచారణలో వెల్లడైనట్లు సమాచారం.

జూబ్లీహిల్స్ సీఐకీ సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట..

ఢిల్లీ, సెప్టెంబర్ 22: మహిళపై లైంగిక వేధింపుల ఆరోపణలతో సస్పెన్షన్ వేటు పడిన జూబ్లీహిల్స్ సీఐ శ్రీనివాసులు రెడ్డికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. తదుపరి విచారణ వరకు శ్రీనివాసు రెడ్డిని అరెస్టు చేయవద్దని లేదా అతడిపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం ఈ కేసును జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్ మహదేవన్‌తో కూడిన ధర్మాసనం విచారించింది.

ఈ సందర్భంగా పై విధంగా హైదరాబాద్ నగర పోలీసులను ఆదేశించింది.

అనంతరం ఈ కేసు విచారణను ధర్మాసనం వాయిదా వేసింది. ఓ మహిళను జూబ్లీహిల్స్ మాజీ స్టేషన్ హౌస్ ఆఫీసర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు రెడ్డి లైంగికంగా వేధించాడు. అంతేకాకుండా ఆమెను బ్లాక్‌మెయిల్ చేసి బలవంతంగా అబార్షన్ చేయించాడంటూ తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఇటీవల అతడిపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఈ నేపథ్యంలో అతడు ముందస్తు బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టును ఆశ్రయించాడు. అందుకు కోర్టు నిరాకరించింది. దీంతో తెలంగాణ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సీఐ శ్రీనివాసులు రెడ్డి సవాల్ చేశారు.

హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుపై అధ్యయనం చేయాలని అధికారులను

ఆదేశించిన మంత్రి గడ్డం వివేక్

బెల్లంపల్లి, సెప్టెంబర్ 22, (ప్రజాకలం) ప్రతినిధి..

హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు పై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించిన కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి. హైదరాబాదులోని బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్ లో మంగళవారం ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తో కలిసి కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులతో హమాలి సంక్షేమ బోర్డు ఏర్పాటుపై సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటుకై తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ నుండి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గుంటి సామ్రాజ్యం, అన్నేడి వెంకట్ రెడ్డి, ఎస్ వి శివకుమార్, కన్నెగంటి రవి (రైతు స్వరాజ్య వేదిక) ఎస్ కే. సల్లావుద్దీన్ ఐదుగురు సభ్యులను కమిటీకి ఎంపిక చేసి కార్మిక శాఖకు పంపించారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ మంత్రి యూనియన్ నాయకులతో బోర్డు విధి విధానాలపై చర్చించి మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ రాష్ట్రాల హమాలి సంక్షేమ బోర్డు తరహాలో విధి విధానాలను త్వరగా అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగ సంపత్, కార్యదర్శి గెల్లి రాయలింగు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లచ్చన్న (నాగర్ కర్నూల్ బజార్), రాజు (మూసాపేట రైల్వే గూడ్ షెడ్ అధ్యక్షులు), భాస్కర్ (అచ్చంపేట బజార్) తదితరులు పాల్గొన్నారు.

పుష్కర ఘాట్ల నిర్మాణానికి ప్రత్యేక నిధులు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 22 (ప్రజా కలం ప్రతినిధి)

ఇబ్రహీంపట్నం మండల పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గూడ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూకోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మరియు వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఇబ్రహీంపట్నం మండలానికి 4 కోట్ల 94 లక్షలు, మల్లాపూర్ మండలానికి 4 కోట్ల 27 లక్షల 70 వేలు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా పుష్కర ఘాట్ల నిర్మాణానికి నిధులుకేటాయించేందుకు జువ్వాడి నర్సింగరావుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటుఎండోమెంట్స్ కమిషనర్‌లతో పలుమార్లు మాట్లాడి నిధులు మంజూరు చేయించేందుకు ప్రత్యేకంగా కృషి చేశారని గూడ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.పుష్కర ఘాట్ల నిర్మాణానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించడం ఎంతో సంతోషకరమైన విషయమని, ఘాట్ల నిర్మాణం పూర్తయితే పుష్కరాల సమయంలో భక్తులకు, స్థానిక ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, పుష్కర ఘాట్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంలో చొరవ చూపిన జువ్వాడి నర్సింగరావుకి ఇబ్రహీంపట్నం మండల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు తాండవ కృష్ణ ఎంపిక

జాతీయసాయిలోను రాణించాలి... బెల్లంపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్.



బెల్లంపల్లి ప్రజాకలం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22:

రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన తాండవ కృష్ణ సేన జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక కావడం పట్ల బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్,పలువురు కాంగ్రెస్ నాయకులు,క్రీడాభిమానులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.క్రమశిక్షణతో కూడిన సాధన,పట్టుదలతో కృష్ణ ఈ స్థాయికి చేరుకున్నాడని పలువురు అభినందించారు.ఈ సందర్భంగా జాతీయ క్రీడాకారుడిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బండి ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతు క్రీడల్లో ప్రతిభను వెలికితీయడానికి నిరంతర సాధన ఎంతో అవసరమన్నారు.తాండవ కృష్ణ రాష్ట్రస్థాయిలో ప్రతిభను ప్రదర్శించి జాతీయ పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. జాతీయస్థాయి పోటీల్లోను ఆత్మవిశ్వాసంతో ఆడి మంచి ప్రతిభ కనబరచి పాఠశాలకు,జిల్లాకు,రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని, క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, సమయపాలన,పట్టుదల వంటి లక్షణాలు అలవడతాయని పేర్కొన్నారు. తాండవ కృష్ణ మరింత ఉన్నత స్థాయికి ఎదిగి భవిష్యత్తులో రాష్ట్ర,జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి అధికార ప్రతినిధి దేవసాని ఆనంద్,పట్టణ ప్రధాన కార్యదర్శి దెబ్బేటి రమేష్,అరకొండ మొండి,అచ్చిన సాయి కిరణ్ యాదవ్,శనిగల శంకర్,రాంశెట్టి మల్లయ్య,భూక్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన బాల్యం

- 19, 25వ వార్డుల్లో ఘనంగా జాతీయ పోషణ మాసం కార్యక్రమాలు



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 22 (ప్రజాకలం) జాతీయ పోషణ మాసం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని 19, 25వ వార్డుల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం కౌన్సిలర్ల ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. 19వ వార్డు కౌన్సిలర్ ఏనుగుల లావణ్య రాజేందర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని తెలిపారు.సీడీపీవో జయప్రద మాట్లాడుతూ మూడు నుంచి ఆరు సంవత్సరాల వయస్సు గల పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలకు పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్యకరమైన బరువుతో ఎదిగేలా చేయవచ్చని వివరించారు. గర్భిణీలు, బాలింతలు ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రంలో భోజనం చేసి వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో చిన్నారులకు అన్నప్రాశన, గర్భిణీలకు శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ స్వరూప రాణి, గ్రామ పెద్దసామల రాజశేఖర్,వార్డు ఆఫీసర్, ఆశ కార్యకర్త, ఆర్‌పీలు, అంగన్వాడీ టీచర్లు మాధవి, కళ్యాణి తదితరులతో పాటు అధిక సంఖ్యలో తల్లులు, పిల్లలు, తండ్రులు పాల్గొన్నారు.

సాంప్రదాయ బద్ధంగా నిమజ్జన వేడుకలు జరుపుకోవాలి

- అధిక శబ్దంతో డీజేలు వద్దు.. ఆరోగ్య, భద్రతా జాగ్రత్తలు తప్పనిసరి

- ప్రజలకు మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 22 (ప్రజాకలం)

వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో పాటు ఆరోగ్య, భద్రతా ప్రమాణాలను పాటించాలని మండల వైద్యాధికారి ఎల్లాల అంజిత్ రెడ్డి సూచించారు. నిమజ్జన కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రజారోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కలుషిత నీరు, అపరిశుభ్రమైన ఆహారం, దోమల వ్యాప్తి, అంటువ్యాధులు, నీటిలో ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు ఏర్పాటు చేసిన సురక్షిత నిమజ్జన ప్రాంతాల్లోనే కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

అధిక శబ్దంతో డీజేలు వద్దు... నిమజ్జనం సందర్భంగా అధిక శబ్దంతో డీజేలు, సౌండ్ సిస్టమ్స్ వినియోగించవద్దని డాక్టర్ అంజిత్ రెడ్డి సూచించారు. అధిక శబ్దం వల్ల చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు, అనారోగ్యంతో ఉన్నవారికి అసౌకర్యం కలిగే అవకాశం ఉందన్నారు. అనుమతించిన శబ్ద పరిమితుల్లోనే సౌండ్ సిస్టమ్స్‌ను వినియోగించాలని కోరారు.

ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు: శుభ్రమైన తాగునీటినే వినియోగించాలి. అపరిశుభ్రమైన ఆహారం, కలుషిత నీటికి దూరంగా ఉండాలి. పిల్లలు, వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. నీటి లోతు తెలియని ప్రాంతాల్లోకి దిగడం, ఈత కొట్టడం చేయకూడదు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిమజ్జన ప్రాంతాల్లో పారిశుద్ధ్యాన్ని కాపాడాలి. జ్వరం, వాంతులు, విరేచనాలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తల తిరగడం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.

ఆరోగ్య శాఖ అప్రమత్తం

నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని తెలిపారు. వినాయక నిమజ్జనం ప్రతి ఒక్కరికీ ఆనందకరమైన వేడుకగా ఉండాలి. భక్తితో పాటు ఆరోగ్యం, పరిశుభ్రత, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. అధిక శబ్దం, ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండి ప్రశాంతమైన, సురక్షితమైన నిమజ్జనాన్ని నిర్వహించుకుందాం అని డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి సూచించారు.

భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జన వేడుకలు నిర్వహించాలి

– శాంతియుతంగా శోభాయాత్రలు.. అధికారులకు నిర్వాహకులు సహకరించాలి – జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 22 (ప్రజాకలం):

ధర్మపురి పట్టణంతో పాటు రాయపట్నం గోదావరి నది తీరంలో వినాయక నిమజ్జన వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు. నిమజ్జన ఏర్పాట్లను ఎస్పీ అశోక్ కుమార్తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వినాయక మండపాల నిర్వాహకులు విగ్రహాలను భక్తిశ్రద్ధలతో శోభాయాత్రగా తరలించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. భక్తులు, నిర్వాహకులు అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళిక రూపొందించి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. స్టేజ్‌లు, విద్యుత్ దీపాలు, వైద్య సేవలు, అగ్నిమాపక సిబ్బంది, మత్స్యశాఖ సేవలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. నిమజ్జన ప్రదేశాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టడంతో పాటు భారీ, చిన్న క్రేన్లు, గజ ఈతగాళ్లను అవసరమైన మేరకు సిద్ధంగా ఉంచాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణవాసులు, భక్తులు, పిల్లలు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున అధికారులు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో వినాయక నిమజ్జన వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో సజావుగా జరుపుకోవాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



మంచిర్యాల జిల్లా//ప్రజాకలం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22:

వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రజలందరూ మతసామరస్యంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలోని గూడెం, ఇతర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రదేశాలను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, ఎస్.ఐ., మండల పంచాయతీ అధికారులతో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిమజ్జన ప్రాంతాలలో భక్తులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయాలని, విద్యుత్ దీపాలు, నిమజ్జనానికి అవసరమైన క్రేన్లు, పారిశుధ్య నిర్వహణ, బారికేడింగ్, రహదారుల శుభ్రత, త్రాగునీటి సౌకర్యం, వాహనాల రాకపోకల నిర్వహణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. నిమజ్జన సమయంలో విగ్రహాలను సురక్షితంగా నీటిలోకి తరలించేందుకు ఏర్పాటు చేసిన గజ ఈతగాళ్ల బృందాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితులలో తక్షణమే స్పందించేలా అవసరమైన సిబ్బంది, రక్షణ పరికరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. రాత్రివేళలలో తగినంత వెలుతురు ఉండేలా లైటింగ్ ఏర్పాట్లను పూర్తి చేయాలని, క్రేన్లు పనిచేసే స్థితిలో ఉండేలా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని, ప్రజలు, భక్తులు నీటిలోకి వెళ్లకుండా అవసరమైన బారికేడ్లు, భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిమజ్జన ప్రక్రియ అనంతరం వ్యర్థాలు, పూజా సామగ్రి తదితరాలను వెంటనే తొలగించేలా పారిశుధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, నిమజ్జన పాయింట్ల వద్ద పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, వాహనాల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, రాకపోకల నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వినాయక నిమజ్జన కార్యక్రమం శాంతియుతంగా, సురక్షితంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక పూజలు



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 22 (ప్రజాకాలం): ఆర్యవైశ్య సంఘం మెట్‌పల్లి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వినాయకునికి నారికేలాభిషేకం, సువర్ణ విశేష పుష్పార్చన, పంచామృతాభిషేకం తదితర పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

ఈ పూజా కార్యక్రమాలను మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు దంపతులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులు దర్శించుకుని పూజలు చేశారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కోట సుమన్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అదనపు కార్యదర్శి చాడ చందు చంద్రకుమార్, వాసవి సేవాదళ్ అధ్యక్షులు దొంతుల సంతోశ్, వాసవి గార్డెన్ కార్యదర్శి మంచాల రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

మినీ జాబ్ మేళా సక్సెస్

70 మంది హాజరు.. 28 మందికి ఉద్యోగాలు



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 22 (ప్రజాకలం):

జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, జగిత్యాల ఆధ్వర్యంలో మంగళవారం మినీ జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధి కల్పన అధికారి బి. సత్యమ్మ హాజరై నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ ఉద్యోగాల సాధనకు అవసరమైన సన్నద్ధతపై అవగాహన కల్పించారు. ఉద్యోగ ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు తమ విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను గుర్తించడంతో పాటు, ఇంటర్వ్యూలను ఎదుర్కొనే విధానం, అవసరమైన నైపుణ్యాలపై ముందస్తు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ మినీ జాబ్ మేళాకు మొత్తం 70 మంది నిరుద్యోగ యువతీ, యువకులు హాజరై వివిధ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించగా, 28 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఉద్యోగాలు పొందిన అభ్యర్థులను జిల్లా ఉపాధి కల్పన అధికారి అభినందించారు.

వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు చేసిన చల్మెడ



రుద్రంగి, సెప్టెంబర్ 22,(ప్రజాకలం ప్రతినిధి) వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీనగర్ పటేల్ యూత్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద మరియు మహాలక్ష్మి వీధిలోని ఛత్రపతి శివాజీ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్న ప్రసాదాన్ని వడ్డించి, వినాయక ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ప్రజల్లో ఐక్యత, సేవా భావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, వార్డు సభ్యులు చెప్యాల గణేష్, ఉప్పులటి గణేష్, పార్టీ సీనియర్ నాయకులు మంచే రాజేశం, కంటే రెడ్డి, దయ్యాల కమలాకర్, దయ్యాల పెద్దలు గొళ్ళెం నర్సింగ్, బోయిని చంద్రయ్య, మీసాల అజయ్, కొడగంటి శ్యామ్, గెంటే ప్రశాంత్, తర్రే తిరుపతి, అల్లూరి గంగారెడ్డి, నేవూరి నాగేష్, చిట్టాపురం నర్సయ్య, ఆకుల గంగాధర్, గసికంటి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందులు కలగకుండా నిమజ్జన ఏర్పాట్లు

- బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ దావా స్వాతి రమేష్

బెల్లంపల్లి టౌన్, సెప్టెంబర్ 22, (ప్రజాకలం) ప్రతినిధి. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పోచమ్మ చెరువు వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా చేపట్టిన నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ చైర్ పర్సన్ దావా స్వాతి రమేష్ బాబు,కౌన్సిల్ సభ్యులతో కలిసి మంగళవారం పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జనం ఏర్పాట్ల పై అధికారులతో ఎమ్మెల్యే గడ్డం వివేకోద్ ఫోన్ ద్వారా మాట్లాడారు.. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ దావా స్వాతి రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ ఆంక్షలు పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పోలీస్, మున్సిపాలిటీ , నియమాలు పాటించి నిమజ్జన కార్యక్రమానికి విజయవంతం చేయాలని ప్రజలను కోరారు.... ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్, అధికారులు పాల్గొన్నారు...



ప్రజా కలం
బుధవారం, సెప్టెంబర్ 23, 2026

జెన్-జిలో తగ్గని బీజేపీ క్రేజ్ !

ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల ఫలితాలు దేశవ్యాప్తంగా నవతరం యువత జెన్-జీ మనోగతంపై జరుగుతున్న ప్రచారాలకు తెరదించాయి. కేంద్రంలో బీజేపీ వరుసగా అధికారంలో ఉన్నందున.. ఉద్యోగాలు, నిరుద్యోగం, అగ్నివీర్ వంటి అంశాలను అడ్డంపెట్టుకుని జెన్-జీ ఓటర్లు బీజేపీ, ఆర్ఎస్ఎస్ భావజాలానికి క్రమంగా దూరమవుతున్నారంటూ ఇండియా కూటమి, వామపక్ష వర్గాలు చేసిన ప్రచారాలు డీయూ వేదికగా తేలిపోయాయి. ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో నాలుగు కీలక పోస్టులలో మూడింటిని ఏబీవీపీ ఏకపక్షంగా కైవసం చేసుకోవడం ద్వారా.. దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో నేటి తరం యువత ఇప్పటికీ బీజేపీ అనుబంధ సంస్థల వైపే అత్యంత బలంగా నిలబడుతోందని తేలిపోయింది. దేశ నలుమూలల నుంచి వివిధ నేపథ్యాలు, సంస్కృతులు, సామాజిక వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన దాదాపు లక్షన్నర మందికి పైగా విద్యార్థులు ప్రాతినిధ్యం వహించే మినీ ఇండియాలాంటి క్యాంపస్ ఢిల్లీ విశ్వవిద్యాలయం. అలాంటి చోట స్వచ్ఛందంగా పోలింగ్ బూత్‌లకు వచ్చి ఏబీవీపీ అభ్యర్థులకు జైకొట్టారంటే.. యువ ఓటర్లు ఇప్పటికీ మోదీ మార్క్ జాతీయవాదం, స్థిరమైన అభివృద్ధి అజెండాకే పట్టం కడుతున్నారని రుజువవుతోంది. కేవలం భావోద్వేగ నినాదాలకే పరిమితం కాకుండా, లైబ్రరీ టైమింగ్స్ విస్తరణ, క్యాంపస్ స్పెషల్ మెట్రో ఫీడర్ బస్సులు, హాస్టల్ సదుపాయాలు, మహిళా భద్రత వంటి ప్రాక్టికల్ సమస్యలపై నిరంతరం పోరాడే ఏబీవీపీని విద్యార్థులు తమ గొంతుకగా ఎంచుకున్నారు.మరోవైపు ప్రతిపక్షాలు నిర్మించిన నెరేటివ్స్ క్యాంపస్‌లలో ఏమాత్రం పనిచేయలేదనడానికి ఈ ఫలితాలే ప్రత్యక్ష సాక్ష్యం. కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యూఐతో పాటు వామపక్ష కూటమి విద్యార్థుల మధ్య ప్రవేశపెట్టిన యాంటీ-బీజేపీ సెంటిమెంట్ క్షేత్రస్థాయిలో పటాపంచలైంది. చివరికి ఆ వ్యతిరేకత కాంగ్రెస్ అంతర్గత కుమ్ములాటలకే దారితీసి.. సొంత రెబల్ అభ్యర్థే రికార్డు మెజారిటీతో నెగ్గేలా చేసిందే తప్ప, వ్యవస్థీకృతంగా విద్యార్థులను ఆకట్టుకోవడంలో ప్రతిపక్షాలు ఘోరంగా బోల్తా పడ్డాయి. విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ, క్యాంపస్‌లలో విశ్వసనీయత సంపాదించుకోవడంలో ఏబీవీపీ వేసిన రూట్ మార్చేలా చేయడంలో విపక్షాలు పూర్తిగా విఫలమయ్యాయి.ఈ ఎన్నికల సరళిని విశ్లేషిస్తే నవతరం ఓటర్లు కేవలం ప్రతిపక్షాల విమర్శలను గుడ్డిగా నమ్మడం లేదని, ఎవరు క్షేత్రస్థాయిలో పక్కాగా డెలివర్ చేయగలరనే ఆచరణాత్మక ఆలోచనతోనే ఓటేస్తున్నారని స్పష్టమైంది. జెన్-జీ ఓటు బీజేపీ నుంచి చేజారిపోతోందన్నది కేవలం సోషల్ మీడియా బబుల్స్‌లో సాగే ఊహాగానం మాత్రమేనని, వాస్తవ ఎన్నికల బ్యాలెట్ వద్దకు వచ్చేసరికి బీజేపీ భావజాలానికి నవతరం యువత తిరుగులేని మద్దతు లభిస్తోందని ఈ డీయూఎస్‌యూ తీర్పు బలంగా చాటిచెప్పింది. ఇప్పటివరకు ప్రధానంగా ఏకపక్ష సందేశాలకే పరిమితమైన ప్రచార విధానానికి బదులుగా.. ఇకపై యువతతో ద్విముఖ సంభాషణకు ప్రాధాన్యం ఇవ్వాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. యువతతో తమ పార్టీకి ఉన్న కమ్యూనికేషన్ లోటును జెన్-జీ ఉద్యమం స్పష్టంగా బయటపెట్టిందని బీజేపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుత తరం బాధ్యతాయుతమైన సమాధానాలు కోరుతోందని వారు విశ్లేషిస్తున్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా ఒక్కటే పరిష్కారం కాదని, వ్యవస్థలో సమూల మార్పులు అవసరమనే భావన యువతలో బలంగా ఉందని పార్టీ గుర్తించినట్లు తెలుస్తోందిఎక్స్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు జెన్-జీని సమర్థంగా చేరుకోవడంలో ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదని బీజేపీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదే సమయంలో ప్రతిపక్ష పార్టీలు ఈ వేదికలను మరింత సమర్థంగా వినియోగిస్తూ యువతను ఆకర్షిస్తున్నాయని బీజేపీ భావిస్తోంది. దీంతో సోషల్ మీడియా వ్యూహంలో మార్పులు తప్పనిసరి అయ్యాయని నేతలు చెబుతున్నారు. యువత ఎక్కువగా వినియోగించే ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్, రెడ్డిట్ మాధ్యమాల్లో పార్టీని బలోపేతం చేయాలని బీజేపీ యోచిస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా యువకులతో కూడిన సోషల్ మీడియా బృందాలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఇలాంటి బృందాలు ఉంటే ప్రభుత్వ విధానాలు, పార్టీ సందేశాలను యువతకు వారి భాషలో, వారికి నచ్చే శైలిలో చేరవేయవచ్చని బీజేపీ నాయకత్వం భావిస్తోంది. యువతతో సమర్థవంతంగా మాట్లాడాలంటే యువతే ప్రధాన పాత్ర పోషించాలని, పెద్దలు కూడా వారితో మాట్లాడేటప్పుడు వారి శైలినే అనుసరించాల్సి ఉంటుందని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. నరేంద్ర మోదీ వ్యవహరించిన తీరును పార్టీ ఉదాహరణగా చూపుతోంది. విద్యార్థుల ఆందోళనల సమయంలో ప్రధాని సెల్ఫీ వీడియోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేయడం యువతను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న నిర్ణయమని పార్టీ నేతలు చెబుతున్నారు. యువత ఎక్కువ యాక్టివ్‌గా ఉండే సమయాన్ని, వారికి చేరువైన మాధ్యమాన్ని ఎంపిక చేసుకోవడం ద్వారా వారితో మమేకమయ్యే ప్రయత్నం చేశారని పేర్కొంటున్నారు. అంతేకాకుండా, కేంద్ర మంత్రులు కూడా ఇన్‌స్టాగ్రామ్‌లో మరింత చురుకుగా ఉండాలని, ప్రజలతో ఇంటరాక్టివ్‌గా వ్యవహరించాలని కేబినెట్ సమావేశంలో ప్రధాని సూచించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.ఇటీవల జరిగిన ఎన్డీయే ఎంపీల సమావేశంలో భారతదేశం వివిధ దేశాలతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. యూపీఏ ప్రభుత్వ కాలంతో పోలిస్తే మోదీ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల వల్ల కలిగే ప్రయోజనాలను, చైనాతో పోలికలను, రాష్ట్రాల వారీగా లాభాలను వివరించారు. ఈ తరహా అంశాలను కేవలం గణాంకాల రూపంలో కాకుండా ఇన్‌స్టా రీల్స్, చిన్న వీడియోలు, గ్రాఫిక్స్, ప్లకార్డుల ద్వారా సులభంగా అర్థమయ్యే విధంగా యువతకు చేరవేయాలని పార్టీ ఆలోచిస్తోంది. ప్రభుత్వ విజయాలను ఆకర్షణీయమైన రూపంలో ప్రజెంట్ చేయడం ద్వారా యువతను మరింతగా ఆకట్టుకోవచ్చని భావిస్తోంది.నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంలో రీ-ఎగ్జామినేషన్ విజయవంతంగా నిర్వహించిన తర్వాత వివాదం తగ్గిపోతుందని భావించినప్పటికీ, అది జరగలేదని బీజేపీ నేతలు విశ్లేషిస్తున్నారు. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వ చర్యలను విద్యార్థులకు సమర్థవంతంగా వివరించలేకపోవడమేనని వారు అంచనా వేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా జెన్-జీతో నిరంతర, పారదర్శక, వేగవంతమైన కమ్యూనికేషన్ వ్యవస్థను రూపొందించేందుకు బీజేపీ కసరత్తు ప్రారంభించినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. రానున్న రాష్ట్ర ఎన్నికలతో పాటు జాతీయ రాజకీయాల్లోనూ బీజేపీ పట్ల యువత ఆకర్షణ చెక్కుచెదరలేదనడానికి ఈ ఫలితాలే గట్టి తార్కాణంగా నిలుస్తున్నాయన్న వాదన వినిపిస్తోంది.

పునరావాసమే శాపమా?

- ఐదు దశాబ్దాలుగా భూముల కోసం నిర్వాసితుల ఎదురుచూపులు



మల్లాపూర్, సెప్టెంబర్ 22 (ప్రజా కలం ప్రతినిధి):

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం తమ భూములు, ఇళ్లు వదులుకుని పునరావాసానికి వచ్చినా ఇంతవరకు తమ సమస్యలు పరిష్కారం కాలేదని రత్నాపూర్ భూనిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు కోసం సర్వస్వం త్యాగం చేసిన తమకు కేటాయించిన భూములను కూడా పూర్తిస్థాయిలో సాగు చేసుకోలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. రత్నాపూర్ సర్పంచ్ గొండ రాజేందర్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిర్వాసితులు మాట్లాడారు. 1970-71లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో తమ కుటుంబాల భూములను కోల్పోయి పునరావాసానికి వచ్చామని తెలిపారు. అప్పట్లో ఉన్న భూములను వదులుకుని ప్రభుత్వం ఇచ్చిన హామీలపై నమ్మకంతో కేటాయించిన భూములను స్వీకరించామని పేర్కొన్నారు.

పట్టాలు ఉన్నా.. సాగుకు అడ్డంకులు

తమకు డీ-1 పట్టాలు ఇచ్చినా భూములను పూర్తిగా వినియోగించుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. సాగుకు అనువుగా భూములను చదును చేసుకునేందుకు వెళ్తే ఓబులాపూర్ గ్రామస్తులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. భూముల్లో పెరిగిన పిచ్చిమొక్కలు, చెట్లు తొలగించేందుకు ప్రయత్నించినా అడ్డంకులు ఎదురవుతున్నాయని తెలిపారు. గతంలో ఓబులాపూర్ గ్రామ పెద్దలతో జరిగిన చర్చల్లో భూముల్లోని కలపను తొలగించి నిర్వాసితులకు భూములు అప్పగిస్తామని హామీ ఇచ్చారని, కానీ అది అమలుకు నోచుకోలేదన్నారు. తమకు కేటాయించిన భూముల్లో కొంత భాగం ఇతరుల ఆధీనంలోకి వెళ్లిందని ఆరోపిస్తూ, భూముల రికార్డులను అధికారులు పరిశీలించి వాస్తవ పరిస్థితిని తేల్చాలని కోరారు.

న్యాయం కోసం మరోసారి ఉద్యమం..

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కోసం భూములను త్యాగం చేసిన తమకు కనీసం కేటాయించిన భూముల్లో వ్యవసాయం చేసుకునే అవకాశం లేకపోవడం బాధాకరమన్నారు. నీటి వసతి లేకపోవడంతో భూములు బీడుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని తమ భూములను పూర్తిగా అప్పగించి, సాగుకు ఉన్న అడ్డంకులను తొలగించాలని డిమాండ్ చేశారు. ఐదు దశాబ్దాలుగా సమస్య కొనసాగుతున్నా పరిష్కారం లభించకపోవడంతో ఇక ఆందోళన బాట పట్టాల్సి వస్తుందని నిర్వాసితులు హెచ్చరించారు. సమస్యను పరిష్కరించకపోతే పునరావాస గ్రామాల నిర్వాసితులతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్లు
పకడ్బందీగా చేపట్టాలి

- శాంతియుతంగా శోభాయాత్రలు నిర్వహించాలి
- భక్తులు, నిర్వాహకులు అధికారులకు సహకరించాలి
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 22 ప్రజాకలం:

వినాయక నిమజ్జన వేడుకలకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరారు. మంగళవారం మెట్‌పల్లి పట్టణంలోని వాగు వద్ద నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, ఎస్ఐ కిరణ్‌లతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ.. వినాయక మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో విగ్రహాలను శోభాయాత్రగా తరలించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిమజ్జన వేడుకలను శాంతియుతంగా నిర్వహించాలని సూచించారు. భక్తులు, నిర్వాహకులు పోలీస్, మున్సిపల్, రెవెన్యూ తదితర శాఖల అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. నిమజ్జన ప్రదేశంలో స్టేజ్, విద్యుత్ దీపాలు, వైద్య సేవలు, అగ్నిమాపక సిబ్బంది, మత్స్యశాఖ సేవలను అందుబాటులో ఉంచాలని సూచించారు. భారీ క్రేన్లు, చిన్న క్రేన్లు, గజ ఈతగాళ్లను అవసరమైన మేరకు ఏర్పాటు చేయడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో అదనపు సిబ్బంది, పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. నిమజ్జన ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

పట్టణ ప్రజలతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు, చిన్నారులు నిమజ్జన వేడుకలకు వచ్చే అవకాశం ఉన్నందున భద్రతా చర్యలు కట్టుదిట్టంగా చేపట్టాలని అన్నారు. అందరూ భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో వినాయక నిమజ్జన వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ పరిశీలనలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐ కిరణ్, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు నరేష్, ప్రవీణ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రైసోద్దీన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేందర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, నాయకులు జాకీర్ షేక్ మహమ్మద్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


డిజిటల్ పశుసంపద మిషన్‌ను వేగవంతం చేయాలి



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి:సెప్టెంబర్ 22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) జిల్లాలో జాతీయ డిజిటల్ పశుసంపద మిషన్ ను పకడ్బందీగా అమలు చేయడంతో పాటు,గత నెల ఆగస్టు 18 నుండి నేటి వరకు పశుసంవర్ధక శాఖ ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ సేవలపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు.మంగళవారం ?సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రాజెక్టర్ ద్వారా వివిధ అంశాలపై సవివరంగా సమీక్షించారు.ముఖ్యంగా గ్రామాల్లోని రైతులకు ప్రత్యక్షంగా లాభం చేకూర్చే వి.బి.జి.వై.ఆర్.ఎ. సంబంధిత సేవలను,ఇతర సంక్షేమ కార్యకలాపాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని స్పష్టం చేశారు.ప్రతి మండల పరిధిలోనూ రైతులకు ప్రయోజనకరంగా ఉండేలా కనీసం 5 విభిన్న పనులను,కార్యక్రమాలను ప్రత్యేకంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.?ఈ సందర్భంగా జాతీయ డిజిటల్ పశుసంపద మిషన్ అమలును భారత్ పశుధన్ పోర్టల్ మొబైల్ యాప్ ద్వారా మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి పశువుకు ప్రత్యేక డిజిటల్ గుర్తింపు కల్పించేలా 12 అంకెల బార్‌కోడ్‌తో కూడిన చెవి ట్యాగ్‌ను ఏర్పాటు చేసి, దానిని యజమాని ఆధార్,మొబైల్ నంబర్‌తో అనుసంధానం చేయాలని సూచించారు.?పశువుల జాతి,వయస్సు,లింగం,పుట్టిన తేదీ, మరణం,పాల ఉత్పత్తి,గర్భధారణ తదితర సమగ్ర వివరాలను భారత్ పశుధన్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు.పశువుల క్రయవిక్రయాలు జరిగినప్పుడు వాటి కదలికలను సంబంధిత ట్యాగ్ ఐడీకి లింక్ చేయాలని,ప్రతి పశువుకు అందించే వ్యాక్సినేషన్, వైద్య చికిత్స,కృత్రిమ గర్భధారణ,గర్భ నిర్ధారణ వంటి అంశాలను ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు.గొర్రెలు,మేకల మంద నిర్వహణ,వ్యాక్సినేషన్,కుక్కల నియంత్రణకు సంబంధించిన యానిమల్ బర్త్ కంట్రోల్ కార్యక్రమం,వ్యాధుల పర్యవేక్షణ,పశుసంవర్ధక శాఖ మౌలిక వనతుల మ్యాపింగ్ వివరాలను కూడా యాప్‌లో పొందుపరచాలని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ చైర్మన్‌గా,మండల స్థాయిలో అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీలు సమన్వయంతో పనిచేసి, అమలులో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు.?ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ అధికారి డా.వేణు గోపాల్ రావు,ఇంచార్జీ డి.పి.ఓ.శ్రీమాల, మండల పశు వైద్య అధికారులు,ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గణనాథులను దర్శించుకున్న మాజీ మంత్రి ఈశ్వర్



గొల్లపల్లి సెప్టెంబర్ 22 ప్రజాకలం ప్రతినిధి

గొల్లపల్లి మండల కేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పలు మండపాల్లో కొలువుదీరిన గణనాథులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులకు, స్థానిక ప్రజలకు గణేష్ నవరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణేశున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గోస్కుల జలంధర్, ఆవుల సత్యం, గందే మాధవరావు,బలభక్తుల కిషన్, కనుకుంట్ల లింగారెడ్డి ఆవారీ చందు,కందుకూరి సత్తయ్య, కచ్చు కొమురయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసుకోవాలి



గొల్లపల్లి సెప్టెంబర్ 22 ప్రజాకలం ప్రతినిధి గొల్లపల్లి మండలంలోని రైతులు కొత్తగా పట్టాదారు పాస్‌బుక్‌లు పొందిన రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ అధికారి కరుణ సూచించారు.రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్ ,మొబైల్ ఫోన్ తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారినీ సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలనీ ప్రభుత్వం అందించే వివిధ రైతు సంక్షేమ పథకాలు,వ్యవసాయ సేవలను సులభంగా పొందేందుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ లో నమోదు చేసుకోవడం తప్పనిసరి అని వారు సూచించారు

చేద బావిలో దూకి మహిళ ఆత్మహత్య

- మృతురాలు తమ్ముడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ



ఎండపల్లి, సెప్టెంబర్ 22 : (ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని రాజారాంపల్లి గ్రామం లో క్యాతం శంకరమ్మ భర్త రాజేశశీ వయస్సు (58) సంవత్సరాలు అను ఆమె అనారోగ్య సమస్యల తో బాధపడుతూ జీవితం పైన విరక్తి చెంది తన ఇంట్లో గల చేద బావి లో దూకి మరణించినది అని ఆమె తమ్ముడు అయిన గాజుల ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాది మేరకు కేసు నమోదు చేసి అట్టి కేసు దర్యాప్తు లో భాగంగా నేర స్థలాన్ని సందర్శించి మృతురాలి శవం కు శవ పంచనామా నిర్వహించినారు. ఆ తర్వాత మృతురాలి శవం కు పోస్ట్ మార్టం నిమ్మితం ప్రభుత్వ హసుపత్రి జగిత్యాల కు తరలించి తదనంతరం మృతురాలి అంత్యక్రియల నిమిత్తం మృతురాలి శవంను బంధువులకు అప్ప జేప్పినారు. అట్టి కేసు దర్యాప్తు కొనసాగుతుందని ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ తెలిపారు.

చేనులోనే రాలిన 'కష్టజీవి' ప్రాణం

- పిడుగుపడి రైతు మృతి



పెద్దపల్లి:సెప్టెంబర్ 22:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ఆ నిమిషం వరకు కంటికి రెప్పలా కాపాడుకుంటున్న పంట పొలంలో స్వేదం చిందించిన ఆ రైతును, అనూహ్యంగా విరుచుకుపడిన మృత్యువు పిడుగు రూపంలో కబళించింది.పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన రైతు జంగ సుధాకర్‌రెడ్డి (65) మంగళవారం మధ్యాహ్నం సంభవించిన పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ హృదయ విదారక ఘటనతో కొలనూరు గ్రామం ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురైంది. సుధాకర్‌రెడ్డి ప్రతిరోజూలాగే మంగళవారం ఉదయం తన పొలం పనుల నిమిత్తం వెళ్లారు.మధ్యాహ్నం సమయంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయి, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం ప్రారంభమైంది.చీకట్లు కమ్మేసిన వాతావరణంలో పెద్ద ఎత్తున ఉరుములు, మెరుపులు విరుచుకుపడ్డాయి.వర్షం నుండి రక్షణ పొందేందుకు సుధాకర్‌రెడ్డి సమీపంలో ఉన్న ఒక మామిడి చెట్టు కిందకు వెళ్లారు.దురదృష్టవశాత్తు,అదే సమయంలో సదరు మామిడి చెట్టుపై పిడుగు పడటంతో సుధాకర్‌రెడ్డి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే కన్నుమూశారు. సుధాకర్‌రెడ్డి మృతి చెందిన విషయం తెలియగానే కుటుంబ సభ్యులు,తోటి రైతులు,గ్రామస్తులు సంఘటనా స్థలానికి భారీగా చేరుకున్నారు.సమాజంలో మంచి మనుషిగా,కష్టజీవిగా పేరుగాంచిన ఆయన హఠాన్మరణాన్ని తట్టుకోలేక కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించడం అక్కడివారిని కలచివేసింది.మృతునికి భార్య,ఒక కుమారుడు,ఒక కుమార్తె ఉన్నారు. ఉరుములు,మెరుపులు వచ్చే సమయంలో చెట్ల కిందకు వెళ్లడం ఎంత ప్రమాదకరమో ఈ ఘటన మరోసారి హెచ్చరిస్తోందని గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో కొలనూరు గ్రామంలో తీవ్ర శోకసంద్రం అలుముకుంది. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని గ్రామస్తులు,తోటి రైతులు కోరుతున్నారు.

క్షేత్రస్థాయి భూ సమస్యల పరిశీలన

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి,సెప్టెంబర్ 22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పర్యటించి క్షేత్రస్థాయి భూ సమస్యలను పరిశీలించారు.మంగళవారం రామగిరి మండలంలోని ఉప్పట్ల కేసరం గ్రామంలోని భూములను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు.అనంతరం రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీరాములుతో కలిసి భూ నిర్వాసితులతో సమావేశమై వారితో మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఉప్పట్ల కేసారం సర్వే నంబర్ 35 లోని ప్రభుత్వ భూమి స్థలాన్ని పరిశీలించామని,ప్రభుత్వ భూమికి సంబంధించి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తదుపరి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.బుధవారం పేటకు సంబంధించి సింగరేణి సంస్థ భూసేకరణలో భాగంగా ప్రాజెక్ట్ రిపోర్టు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. రైతుల అభ్యంతరాలు,వారి అభిప్రాయాలను పూర్తిగా తెలుసుకున్న తర్వాతే భూ సేకరణ పై తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ పర్యటనలో డీసీపీ రామ్ రెడ్డి,గోదావరిఖని ఏసిపి రమేష్,తహసిల్దార్ సుమన్,సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

దసరాకు పెద్దపల్లి ఆర్టీసీ డిపో ప్రారంభం

-ప్రభుత్వ విప్ విజయరమణ రావు



పెద్దపల్లి:సెప్టెంబర్ 22:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) జిల్లా కేంద్రంలో రూ. 8 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న ఆర్టీసీ బస్సు డిపో పనులు చివరి దశకు చేరుకున్నాయని,దేవి నవరాత్రులు,దసరా పండుగ సందర్భంగా దీనిని ప్రారంభించనున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తెలిపారు.మంగళవారం ఆర్టీసీ అధికారులు,స్థానిక నాయకులతో కలిసి ఆయన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం అధికారులకు, కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి ప్రజల చిరకాల స్వప్నమైన ఆర్టీసీ డిపో నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 8 కోట్లు మంజూరు చేయించి పనులను వేగవంతం చేసినట్లు చెప్పారు.మిగిలి ఉన్న పనులను నాణ్యతా ప్రమాణాల్లో ఎలాంటి రాజీ పడకుండా త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు.దసరా వేడుకల నాటికి ఈ డిపోను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు.అంతకుముందు,ప్రభుత్వ విప్ విజయరమణ రావు పెద్దపల్లి పట్టణంలోని పలు వినాయక మండపాలను సందర్శించి,గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు,సింగిల్ విండో చైర్మన్,ఆర్టీసీ ఉన్నతాధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గణపతి నిమజ్జన కార్యక్రమంలో డీజే లకు అనుమతి లేదన్న సీఐ

- డీజే లు వాడవద్దని సాంప్రదాయ బ్యాండ్ మేళాలు వాడాలని సూచన

ధర్మారం, సెప్టెంబర్ 22 : (ప్రజాకలం ప్రతినిధి) మండల కేంద్రం లో మంగళవారం రోజున ఎస్ ఐ ఎంబడి శ్రీకాంత్ తో కలిసి మండల కేంద్రంలోని వినాయక మండపాలను సందర్శించిన పెద్దపల్లి సిఐ కె ప్రవీణ్ కుమార్ నిర్వా హకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ



రేపు ధర్మారం లో జరిగే గణపతి నిమజ్జన కార్యక్రమం సందర్భంగా డీజే లు వాడవద్దని, వాటికి ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు సాంప్రదాయ బ్యాండ్ మేళాలు వాడాలని సూచించారు. శబ్ద కాలుష్యం తో ప్రజలు ఇబ్బందులు పడే అవ కాశాలు ఉన్నందున డీజే వాడకం పై ఆంక్షలు విధించి నట్లు సీఐ కే ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. గణపతి నిమజ్జనోత్సవ కార్య క్రమాన్ని ప్రశాంతమైన వాతావరణం లో నిర్వ హించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ స్పష్టం చేశారు.

కిషన్ రావుపేటలో పిడుగు పడి "ఎద్దు "మృతి..

వెల్గటూర్, సెప్టెంబర్ 22, ప్రజాకలం, ప్రతినిధి : వెల్గటూర్ మండలంలోని కిషన్రావుపేట గ్రామంలో పిడుగు పడి బండారి రాయమల్లు అనే రైతుకు సంబంధించిన ఎద్దు మంగళవారం మృతి చెందింది. మధ్యాహ్నం వర్షం రావడంతో రైతు తన ఎద్దును గ్రామ శివారులో గల తన ఎద్దుల కొట్టంలో దానిని కట్టేసి ఉంచాడు. ఈ క్రమంలో ఎద్దు పై ఒక్కసారిగా పిడుగు పడటంతో అది అక్కడికక్కడే మృతి చెందింది. కాగా మృతి చెందిన ఎద్దు విలువ రూ. 80 వేలు ఉంటుందని రైతు తన ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరుకుంటున్నాను



టీబీ ముక్త్ భారత్ లక్ష్య సాధనకు సమన్వయంతో కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 22 (ప్రజాకలం):

జగిత్యాల జిల్లాను క్షయ వ్యాధి (టీబీ) రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో టీబీ నియంత్రణకు చేపడుతున్న చర్యలు, బాధితుల గుర్తింపు, వ్యాధి నిర్ధారణ, చికిత్స, పోషకాహార సహాయం, అవగాహన కార్యక్రమాలపై అధికారులు కలెక్టర్‌కు వివరించారు. టీబీ లక్షణాలు ఉన్న వారిని ముందుగానే గుర్తించి, అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని, వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం అందిస్తున్న చికిత్సను సకాలంలో అందించాలని కలెక్టర్ సూచించారు. టీబీ బాధితులు చికిత్సను మధ్యలో నిలిపివేయకుండా నిరంతరం కొనసాగించేలా వైద్య సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో టీబీ లక్షణాలు, నివారణ చర్యలు, ఉచిత పరీక్షలు, చికిత్సపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేసి అనుమానిత కేసులను గుర్తించాలని సూచించారు.టీబీ నిర్మూలనకు వైద్య ఆరోగ్య శాఖతో పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమం, విద్య, మున్సిపల్ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. టీబీ బాధితులకు పోషకాహార సహాయం అందించడంతో పాటు వారి కుటుంబాలకు అవసరమైన సహకారం అందించాలని, వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుజాత, జిల్లా టీబీ అధికారి శ్రీనివాస్, డీఆర్‌డీఓ రఘువరన్, డీఈఓ రాము, లేబర్ ఆఫీసర్ సురేందర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం

- ఆరోపణలతో ప్రజలకు ప్రయోజనం లేదు

- కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఏలాల జలపతి రెడ్డి



మల్లాపూర్, సెప్టెంబర్ 22 (ప్రజా కలం ప్రతినిధి)

మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలపై చర్చించాల్సింది పోయి రాజకీయ ఆరోపణలు చేయడం సరికాదని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఏలాల జలపతిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాట్ల సోమయ్య అన్నారు. మంగళవారం మల్లాపూర్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.మండల అభివృద్ధిపై ఎవరితోనైనా బహిరంగంగా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గతంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుతం కొనసాగుతున్న పనులు, వాటి ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలపై వాస్తవాలను ప్రజల ముందుంచేందుకు సిద్ధమన్నారు. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని కోరుట్ల నియోజకవర్గానికి వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు చొరవతో రూ. 9.217 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావడంలో కృషి జరుగుతోందన్నారు.అభివృద్ధి పనులపై వాస్తవాలు మాట్లాడకుండా ఆధారాలు లేని ఆరోపణలు చేయడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై నిర్మాణాత్మకంగా చర్చిస్తే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు.

పాత్రికేయులు సమాజానికి వారధిగా పనిచేస్తున్నారని, రాజకీయాలకు అతీతంగా వారిని గౌరవిస్తామని చెప్పారు. వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం జర్నలిస్టుల అంశాన్ని రాజకీయ వివాదాల్లోకి తీసుకురావడం తగదన్నారు.తమకు పదవులు, కుర్చీలపై ఆసక్తి లేదని, ప్రజా సమస్యల పరిష్కారం, మండల అభివృద్ధే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

నవదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ ఉత్సవాలు

- పీఠాధిపతి శ్రీ శివ కామేశ్వరి అమ్మవారి ఆశీస్సులు



ఎల్బీనగర్ సెప్టెంబర్ 22 (ప్రజా కలం న్యూస్)

స్థానిక నవదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి తిరుపతి నుంచి విచ్చేసిన ప్రముఖ పీఠాధిపతి శ్రీ శివ కామేశ్వరి అమ్మవారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భక్తులకు అమ్మవారు తన అమృత హస్తాలతో ఆశీస్సులు అందజేశారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో అసోసియేషన్ నిర్వాహకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాలను విజయవంతం చేయడంలో సంతోష్, కృష్ణ గౌడ్, కృష్ణ కుమార్, జంగయ్య యాదవ్, సాయి చరణ్, మహేష్, పవన్, సాయి తేజ, సాయి కుమార్, బంటి, వెంకట్, సురేష్, శ్రవణ్, జయంత్ చురుకైన పాత్ర పోషించారు.మహిళా ప్రతినిధులు అశ్విని, రజిత, చైతన్య, సుహాసిని, శోభ, పద్మ, భార్గవి తదితరులు పాల్గొని పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణనాథుని దర్శనం కోసం స్థానిక భక్తులు భారీగా తరలిరావడంతో ఎల్బీనగర్ పరిసర ప్రాంతాలు భక్తి పారవశ్యంతో మురిసిపోయాయి.

ఎఫ్ఎల్ఎన్ పేరుతో ఉపాధ్యాయులపై ఒత్తిడి వద్దు



-టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్

జగిత్యాల్ ప్రతినిధి సెప్టెంబర్ 22 (ప్రజా కలం)

ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులపై తొలిమెట్టు (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమం పేరుతో అధికారులు, పర్యవేక్షణ బృందాలు ఒత్తిడి చేయడం మానుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్‌సుందర్, అంబటి భూమేశ్వర్ లు మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి కి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించకపోవడానికి సరిపడా తరగతి గదులు, మౌలిక వసతులు, ప్రతి తరగతికి తగినంత మంది ఉపాధ్యాయులు లేకపోవడం వంటి కారణాలు ఉన్నాయని తెలిపారు. ఇందుకు ఉపాధ్యాయులను మాత్రమే బాధ్యులుగా చేయడం సరికాదన్నారు.పర్యవేక్షణ అధికారులు, బృందాలు ఉపాధ్యాయులను వేధించకుండా అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. అవసరమైతే తరగతి గది బోధన ద్వారా ఉత్తమ బోధనా పద్ధతులను తెలియజేయాలని సూచించారు.గొల్లపల్లి మండలం చిల్వకోడూరులో జరిగిన ఘటన నేపథ్యంలో సంబంధిత అధికారులకు జిల్లా విద్యాశాఖాధికారి తగిన సూచనలు చేసి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలని టీఎస్‌యూటీఎఫ్ విజ్ఞప్తి చేసింది.

పిడుగుపాటుతో 24 గొర్రెల మృతి


-బాధిత కాపరులకు అండగా ఉంటామన్న ప్రభుత్వ విప్ విజయరమణ రావు

పెద్దపల్లి:సెప్టెంబర్ 22:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) మండలం మూలసాల గ్రామంలో పిడుగుపాటుకు గురై 24 గొర్రెలు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మంగళవారం మూలసాల గ్రామానికి చెందిన బోయిని నదయ్య,కాను నరేష్‌లకు చెందిన గొర్రెలను అన్నయ్య కుంట చెరువు సమీపంలో మేపుతుండగా అకస్మాత్తుగా ఉరుములు,మెరుపులతో కూడిన వర్షం పడి,పిడుగుపడటంతో 24 గొర్రెలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి.జీవనాధారమైన గొర్రెలు కళ్లముందే చనిపోవడంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న బాధిత కాపరులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించి పరామర్శించారు.వెంటనే సంఘటన స్థలం నుంచే జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి,మరణించిన గొర్రెల వివరాలను నమోదు చేసి బాధిత రైతులకు ప్రభుత్వం తరఫున త్వరితగతిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్,సింగిల్ విండో చైర్మన్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్థులు పాల్గొన్నారు.



తీవ్రరూపం దాల్చుతున్న వాయుగుండం

ఉత్తరాంధ్ర-ఒడిశా తీరాల వైపు శరవేగంగా పయనం



పెద్దపల్లి:సెప్టెంబర్ 22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో దానికి ఆనుకుని ఉన్న వాయువ్య ప్రాంతంలో ఏర్పడిన వాయుగుండం మరింత తీవ్రరూపం దాల్చుతూ తీరం వైపు వేగంగా దూసుకొస్తోంది.గత ఆరు గంటల వ్యవధిలో గంటకు 18 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ దిశగా పయనించిన ఈ వాయుగుండం, మంగళవారం ఉదయం 8:30 గంటల సమయానికి 17.9ఓఉత్తర అక్షాంశం, 86.0ఓతూర్పు రేఖాంశం వద్ద కేంద్రీకృతమై ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.ప్రస్తుతం ఇది ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు ఆగ్నేయంగా 200 కి.మీ,ఏపీలోని కళింగపట్నానికి తూర్పు–ఆగ్నేయంగా 200 కి.మీ,పూరీకి దక్షిణంగా 210 కి.మీ,విశాఖపట్నానికి తూర్పున 290 కి.మీ దూరంలో పయనిస్తోంది.రానున్న 12 గంటల్లో ఇది పశ్చిమ–వాయువ్య దిశగా కదులుతూ మరింత శక్తిని పుంజుకుని తీవ్ర వాయుగుండంగా మారనుందని అధికారులు తెలిపారు.అనంతరం ఇదే దిశలో పయనిస్తూ సెప్టెంబర్ 23 రాత్రి నుంచి 24 తెల్లవారుజాము మధ్య ఉత్తర ఆంధ్రప్రదేశ్ – దక్షిణ ఒడిశా తీరాల మధ్య ఉన్న విశాఖపట్నం,గోపాల్‌పూర్ ప్రాంతాల గుండా తీవ్ర వాయుగుండంగా తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

జగిత్యాల అర్బన్-రూరల్ పాస్టర్స్

అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

- అసోసియేషన్ చైర్మన్‌గా రెవ. లక్ష్మణ్ జాకోబ్



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 22 (ప్రజాకలం): జగిత్యాల అర్బన్–రూరల్ మండల పాస్టర్స్, ఇవాంజలిస్టుల వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని మంగళవారం జగిత్యాల సీఎస్ఐ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. ఈ విషయాన్ని జగిత్యాల పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రెవ. డా. ఆర్. జీవరత్నం, జనరల్ సెక్రటరీ అపోస్తుల్ డా. సిల్వర్ తెలిపారు. అసోసియేషన్ చైర్మన్‌గా రెవ. లక్ష్మణ్ జాకోబ్ వ్యవహరించనున్నట్లు వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన మండల కమిటీ వివరాలను జీవరత్నం ప్రకటించారు. అధ్యక్షుడిగా రెవ. బెన్నీ, జనరల్ సెక్రటరీగా సామ్యూల్, ఉపాధ్యక్షుడిగా జాన్సన్, సంయుక్త కార్యదర్శిగా విజయ్ చందర్, కోశాధికారిగా అశోక్ పాల్ ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా దినేశ్, సంజీవ్, అడ్వైజర్‌గా ప్రభు చరణ్ ఎన్నికైనట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను అసోసియేషన్ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పాస్టర్ కాలేభూ, జగిత్యాల అర్బన్, రూరల్ మండలాలకు చెందిన పాస్టర్లు, ఇవాంజలిస్టులు పాల్గొన్నారు.

ధర్మపురి గోదావరిలో మునిగి వ్యక్తి మృతి

వెల్గటూర్, సెప్టెంబర్ 22, ప్రజాకలం, ప్రతినిధి :జగిత్యాల జిల్లా, ధర్మపురి మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బీసగొని లచ్చయ్య (51) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు ధర్మపురి గోదావరిలో మునిగి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ధర్మపురి మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన లచ్చయ్య ధర్మపురిలో గోదావరి నది ఒడ్డున గల సంతోషిమాత గుడి సమీపంలో కొబ్బరికాయలు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. లచ్చయ్య గోదావరిలో స్నానం చేసెందుకువెళ్లి, ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గల్లంతయ్యాడు. ఈ క్రమంలో అక్కడ ఉన్న వారు గోదావరి నీళ్లలో గాలించినప్పటికీ అతని ఆచూకీ లభించలేదు. అనంతరం ధర్మపురికి చెందిన మత్స్యకారుడు గజ్జి మల్లేష్ గోదావరి నీటిలోపలికివెళ్లి గాలించగా లచ్చయ్య మృతి చెంది లభించినట్లు తెలిపారు. కాగా మృతుడు లచ్చయ్యకు భార్య బీసగొని పద్మ, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి భార్య బీసగొని పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



పోషకాహారమే ఆరోగ్యానికి పునాది

గర్భిణీలు, బాలింతలు.. చిన్నారులు పోషక విలువలున్న ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలి

ఆకుకూరలు, కూరగాయలు, పప్పుదినుసులతో శారీరక, మానసిక వికాసం - అంగన్వాడీ సూపర్‌వైజర్ అనిత



సెప్టెంబర్ 22 ప్రజాకలం ప్రతినిది: (జనగాం /జఫర్ ఘడ్)

పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అంగన్వాడీ సూపర్‌వైజర్ అనిత అన్నారు. జనగాం జిల్లా జఫర్‌ఘడ్ మండలం తీగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలు-1, 2లో పోషకాహారంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహార ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా సూపర్‌వైజర్ అనిత మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్యంతో పాటు పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ప్రతిరోజూ తీసుకోవాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, పప్పుదినుసులు, చిరుధాన్యాలు, పాలు, గుడ్లు, పండ్లు వంటి ఆహార పదార్థాలను సమతుల్యంగా తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్లు, ఇతర పోషకాలు లభిస్తాయని తెలిపారు.గర్భధారణ సమయంలో తల్లి తీసుకునే ఆహారం తల్లి ఆరోగ్యంతో పాటు గర్భస్థ శిశువు ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. బాలింతలు పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లికి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు శిశువుకు తగినంత పోషకాలు అందుతాయని తెలిపారు. చిన్నారుల ఎదుగుదల దశలో పోషకాహారం కీలకమని, శారీరక ఎదుగుదలతో పాటు మెదడు అభివృద్ధికి కూడా సమతుల్య ఆహారం అవసరమని వివరించారు.పోషకాహార లోపంతో రక్తహీనత, ఎదుగుదలలో వెనుకబాటు, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, అందువల్ల కుటుంబ స్థాయిలోనే పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు, చిరుధాన్యాలతో తక్కువ ఖర్చులోనే పోషకాహారాన్ని సిద్ధం చేసుకోవచ్చని తెలిపారు. పిల్లలకు చిన్న వయసు నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చాలని, అధికంగా ప్యాకెట్ ఆహారాలు, పోషక విలువలు తక్కువగా ఉండే పదార్థాలపై ఆధారపడకుండా సహజసిద్ధమైన ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తల్లులు, కుటుంబ సభ్యులు పోషకాహారంపై అవగాహన పెంచుకుని పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ అనిత, అంగన్వాడీ టీచర్ కలకోట ఇందిర, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

50 ఏళ్లు దాటిన గొర్రెల కాపరులకు పింఛన్ ఇవ్వాలి

- గొర్రెల మేకల పెంపకదారుల సంఘం డిమాండ్



ఐనవోలు, సెప్టెంబర్ 22:- (ప్రజా కలం ప్రతినిధి)

50 సంవత్సరాలు దాటిన గొర్రెలు, మేకల పెంపకదారులకు నెలకు రూ. 5 వేల పింఛన్ అందించాలని గొర్రెల మేకల పెంపకదారుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు పిడుగు దయాకర్ ఆధ్వర్యంలో ఐనవోలు ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు యాదవ్ మాట్లాడుతూ.. కల్లుగీత, చేనేత కార్మికులకు 50 సంవత్సరాలు దాటిన తర్వాత ప్రభుత్వం పింఛన్ అందిస్తున్నట్లే గొర్రెలు, మేకల పెంపకదారులకు కూడా పింఛన్ అందించాలని కోరారు. గొర్రెల కాపరులు తమ జీవనోపాధితో పాటు సమాజానికి కల్తీలేని బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తున్నారని తెలిపారు. జీవాల మేత కోసం ప్రతిరోజూ సుమారు 20 నుంచి 30 కిలోమీటర్లు నడవాల్సి రావడంతో చిన్న వయసులోనే మోకాళ్ల సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. వైద్య ఖర్చులు అధికంగా ఉండటంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కుటుంబ పోషణతో పాటు వృత్తి నిర్వహణలోనూ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రభుత్వం స్పందించి 50 సంవత్సరాలు దాటిన గొర్రెలు, మేకల పెంపకదారులందరికీ నెలకు రూ. 5 వేల పింఛన్ మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షుడు రాజారపు రాజు యాదవ్, సొసైటీ అధ్యక్షుడు ఉడుత చేరాలు, నల్లబెట్ట వెంకటయ్య, ఉపాధ్యక్షులు కావాటి బద్వేల్, కోల రాజు, ఉడుత రాజు, నల్లబెట్ట యాదయ్య, ఉడుత రాజమల్లు, గాజు రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి

- పీఏసీఎస్ నూతన డైరెక్టర్లకు నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



సెప్టెంబర్ 22 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్/వర్ధన్నపేట)

రైతు సంక్షేమమే లక్ష్యంగా పీఏసీఎస్ నూతన డైరెక్టర్లు నిబద్ధతతో పనిచేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సూచించారు. రైతులకు సకాలంలో రుణాలు అందించడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వారికి చేరేలా కృషి చేయాలని కోరారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన పీఏసీఎస్ చైర్మన్ అబ్బిడి రాజిరెడ్డి ని డైరెక్టర్లను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రైతులకు అవసరమైన రుణ సదుపాయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్లు రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పీఏసీఎస్‌ల ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందేలా సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి నిర్ణయం తీసుకోవాలని, సహకార సంఘాలపై రైతుల్లో మరింత విశ్వాసం పెంచేలా వ్యవహరించాలని సూచించారు.

ఎమ్మెల్యేకు డైరెక్టర్ల కృతజ్ఞతలు

తమపై నమ్మకం ఉంచి పీఏసీఎస్ డైరెక్టర్లుగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు నూతన డైరెక్టర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రైతుల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. రైతులకు రుణాలు, సహకార సేవలు సకాలంలో అందేలా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పీఏసీఎస్ ప్రతినిధులు, నూతన డైరెక్టర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు పరస్పరం సహకరించుకుంటూ ఆర్థికంగా ఎదగాలి

- 'మహబూబ్‌నగర్ ఫస్ట్' స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్ - ఐదు విభాగాల్లో అందుతున్న ఉచిత శిక్షణ

- రెడ్డి మహిళా హాస్టల్ ప్రాంగణంలో గణనాథునికి ప్రత్యేక పూజలు - జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 22:

మహిళలు తమలోని నైపుణ్యాలనుమెరుగుపరుచుకుని, ఒకరికొకరు తోడ్పాటునందించుకుంటూ ఆర్థిక స్వావలంబన సాధించాలని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పిలుపునిచ్చారు.మంగళవారం పట్టణంలోని 'మహబూబ్‌నగర్ ఫస్ట్' స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌ను ఆమె సందర్శించి, మహిళలకు అందిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఉచితంగా నియోజకవర్గంలో అమలు చేస్తున్న యెన్నం హెల్త్ కిట్, హెల్త్ కార్డు, క్యూఆర్ కోడ్ డిజిటల్ బుక్స్, డిజిటల్ లర్నింగ్ సెంటర్లు, మెడికల్ మరియు ఈఏపీసెట్ (ఇంపాక్ట్) ప్రవేశ పరీక్షల కోసం నిర్వహిస్తున్న పయనీర్,NMMSతో పాటు మహిళలకు మహబూబ్‌నగర్ ఫస్ట్' స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి ఉచితంగా అందిస్తున్న నైపుణ్య శిక్షణ వంటి వినూత్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ విద్యార్థినులు రూపొందించిన పలు కళారూపాలను కలెక్టర్ తిలకించి అభినందించారు. అనంతరం వివిధ విభాగాలలో శిక్షణ పొందుతున్న మహిళలతో కలెక్టర్ ముచ్చటించారు. శిక్షణ తీరుతెన్నులు, శిక్షణ పూర్తయ్యాక లభించే ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల గురించి అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో మహిళల కోసం టైలరింగ్ (కుట్టుమిషన్), కంప్యూటర్ బేసిక్స్, బ్యూటీషియన్, ఎంబ్రాయిడరీ సహా మొత్తం ఐదు విభాగాల్లో ఉచిత నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు. కోర్సు ముగిశాక స్వయం ఉపాధికి మాత్రమే కాకుండా, వివిధ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు లభించేలా నాణ్యమైన తర్ఫీదు ఇస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కేంద్రంలో విద్యార్థినులు ఏర్పాటు చేసిన వివిధ కోర్సుల ప్రాజెక్టులు, ఉత్పత్తులను ప్రదర్శనను సైతం కలెక్టర్ పరిశీలించి వారి నైపుణ్యాన్ని అభినందించారు. అనంతరం రెడ్డి మహిళ హాస్టల్ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన గణనాథుని మండపాన్ని దర్శించుకుని కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి మహిళలోనూ ఏదో ఒక విశిష్ట ప్రతిభ దాగి ఉంటుందన్నారు.

"ఒకరికి కుట్టుపనిలో నైపుణ్యం ఉంటే, మరొకరికి మార్కెటింగ్ లేదా కంప్యూటర్ రంగంలో పట్టు ఉండవచ్చు. ఒకరితో ఒకరు అనవసర పోటీ పడటం కంటే, తమకున్న నైపుణ్యాలను పరస్పరం పంచుకుంటూ జట్టుగా ఏర్పడితే వ్యాపారాల్లో అద్భుత విజయాలు సాధించవచ్చు" అని దిశానిర్దేశం చేశారు. నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ, పొందిన శిక్షణను ఆర్థిక ఆదాయ మార్గాలుగా మలచుకోవాలని, మహిళలు తమ కాళ్లపై తాము నిలబడటానికి ఇలాంటి శిక్షణా కేంద్రాలు చక్కటి వేదికలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఎన్.పి. నేహా శ్రీ, 'మహబూబ్‌నగర్ ఫస్ట్' పర్యవేక్షకులు గుండా మనోహర్, ఇన్‌ఛార్జ్ నిజలింగప్ప, అనిల్, అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

గడ్డెన్న వాగు ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన నిగ్వా గ్రామస్తులకు తగిన సహాయం అందిస్తాం



జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ సెప్టెంబర్ 22 ((ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

కుభీర్ మండలం నిగ్వా గ్రామంలో గడ్డెన్న వాగు ప్రాజెక్టు నిర్మాణం కారణంగా ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు వీలైనంత తొందరగా సహాయం అందిస్తామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మంగళవారం కుభీర్ మండలంలోని నిగ్వా గ్రామంలో గడ్డం వాగు ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయడానికి ప్రాధాన్యత ఇస్తామని చేశారు. వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. నిర్వాసితులకు ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియ నిలిచిపోయిన విషయాన్ని గుర్తించి, అన్ని రికార్డులను సమగ్రంగా తనిఖీ చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని నిర్వాసితులకు హామీ ఇచ్చారు. ప్రాజెక్టు బాధితుల పునరావాసం కోసం కేటాయించాల్సి ఉన్న 26 ఎకరాల భూమికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా సర్వే నంబర్ల భూములను పరిశీలించి, సాంకేతిక, రెవెన్యూ పరమైన చిక్కులను త్వరితగతిన పరిష్కరించి భూ పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పనులు ఆలస్యం కాకుండా నిర్దేశిత గడువులోగా ప్రక్రియ పూర్తిచేసి లబ్ధిదారులకు భూములు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భూ రికార్డుల పరిశీలన పూర్తికాగానే తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టి బాధితుల ఇళ్ల స్థలాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో అక్కడి స్థానికులు తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన కలెక్టర్, గ్రామంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ప్రజా అవసరాలకు అనుగుణంగా అవసరమైన ప్రాంతాల్లో నూతనంగా బోర్‌వెల్స్ వేయించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక ఆలయంలో కలెక్టర్ పూజలు నిర్వహించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ శ్రీదేవి, గ్రామ సర్పంచ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మేడిపూర్ చెరువుకు కేఎల్ఐ నీరు

- రైతులకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలి: కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 22 ప్రజా కలం (ప్రతినిధి): నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం మేడిపూర్ గ్రామం చెరువును కేఎల్ఐ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ నీటితో నింపేందుకు ప్రతిపాదించిన మార్గంపై జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. తాడూరు మండలం మేడిపూర్ గ్రామ శివారులో కేఎల్ఐ 28వ ప్యాకేజీకి సంబంధించిన పనులు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి చెరువుకు నీటిని తరలించే ప్రతిపాదిత మార్గాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి తరలింపునకు అవసరమైన భూసేకరణ, కాలువ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు, సాంకేతిక అంశాలపై అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిపాదిత కాలువ నిర్మాణం వల్ల తమ వ్యవసాయ భూములకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కాలువకు బదులుగా పైపులైన్ ఏర్పాటు చేసి నీటిని చెరువుకు తరలించాలని వారు విజ్ఞప్తి చేశారు. రైతుల సూచనలను సానుకూలంగా పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. సాంకేతికంగా సాధ్యాసాధ్యాలను పూర్తిస్థాయిలో పరిశీలించి, రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ పరిష్కారాన్ని రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నీటి తరలింపు మార్గం, భూసేకరణ అవసరాలు, వ్యయభారం తదితర అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. మేడిపూర్ చెరువును సాగునీరు, తాగునీటి అవసరాలకు అనుగుణంగా నింపేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కేఎల్ఐ ద్వారా లభించే నీటిని మేడిపూర్‌తో పాటు పరిసర గ్రామాల అవసరాలకు కూడా పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. అనంతరం చెరువు పరిసర ప్రాంతంలో పర్యటించిన కలెక్టర్ అనధికారికంగా మట్టిని చదును చేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనుమతి లేకుండా చదును చేసిన మట్టిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. చెరువు శిఖం భూములు అక్రమనకు గురికాకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కె ఎల్ ఐ నీటి ప్రవాహం తరలింపు విధానం సామర్థ్యం భవిష్యత్తు సాగు, తాగునీటి అవసరాలను పరిగణలోకి తీసుకొని సమగ్ర ప్రతిపాదనను తీసుకొని సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.

భైంసాలో ఘనంగా ప్రారంభమైన గణేష్ నిమజ్జనోత్సవం

- ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్‌తో కలిసి తొలి గణేష్ నిమజ్జనం చేసిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

నిర్మల్ సెప్టెంబర్ 22 ((ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

భైంసా పట్టణంలో గణేష్ నిమజ్జనోత్సవం ఘనంగా ప్రారంభమైంది. గడ్డెన్న వాగు ప్రాజెక్టు నిమజ్జన ప్రదేశంలో క్రేన్ సహాయంతో తొలి గణపతిని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్తో కలిసి నిమజ్జనం చేసి ఉత్సవాలను ప్రారంభించారు. నిమజ్జనోత్సవం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. మొత్తం 700 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. అదనపు ఎస్పీ, 14 మంది డీఎస్పీలు, 18 మంది సీఐలు, ఎస్సైలు మరియు ఇతర పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు. నిమజ్జన శోభాయాత్ర మార్గాలు, ప్రధాన కూడళ్లు, నిమజ్జన ప్రదేశం, పరిసర ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. 100కు పైగా సీసీ కెమెరాలు, 2 డ్రోన్ల ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టి, భక్తులు



మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు. శోభాయాత్ర సందర్భంగా పోలీసుల సూచనలు, ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా, భైంసా ఏఎస్పీ సాయి కుమార్, భైంసా అదనపు కలెక్టర్ అజ్మీరా సాకేత్, భైంసా మున్సిపల్ చైర్మన్ దత్తాత్రేయ, బబ్లు మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు మాతృమూర్తి మృతికి ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి సంతాపం

నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 22 (ప్రజా కలం): విజయక్రాంతి సీనియర్ రిపోర్టర్ బొడ్డుపల్లి మల్లేష్ మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి మంగళవారం మల్లేష్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



గణనాథుడి సన్నిధిలో సేవా సందడి

అల్లూరి యూత్, ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కుంకుమార్చన, అన్నదానం.



(వరంగల్/పర్వతగిరి)సెప్టెంబర్ 22, ప్రజాకలం ప్రతినిధి: పర్వతగిరి మండల కేంద్రంలోని అల్లూరి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అల్లూరి యూత్, పర్వతగిరి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమార్చన పూజ నిర్వహించారు. అనంతరం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ చీదురు శంకర్, అల్లూరి యూత్ అధ్యక్షుడు నాగుల రాజు, పర్వతగిరి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముదరకోళ్ల నాగరాజుతో పాటు యూత్ సభ్యులు, ప్రెస్ క్లబ్ పాలకవర్గ సభ్యుల సమక్షంలో అన్న ప్రసాద వితరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు గణనాథుడిని దర్శించుకుని పూజల్లో పాల్గొని, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం నిర్వహించిన మహా అన్న ప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు కొల్లూరి నాగరాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు అనుమాన్ల దేవేందర్, భూక్య ప్రవీణ్, అల్లూరి యూత్ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహకు

స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ సెప్టెంబర్ 22 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) ఆదిలాబాద్ లో పర్యటించి, స్వల్ప విరామం కొరకు మంగళవారం జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి డా. క్రిష్టియానా జె. చోంగ్తూ లకు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో మంత్రి సమావేశమయ్యి, వివిధ అంశాలపై చర్చించారు.మంత్రికి స్వాగతం పలికినవారిలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, డిఎస్పీ శ్రీనివాస్, ఆర్డీఓ దేవీదాస్, వైద్యారోగ్య శాఖ అధికారులు, ఇతర అధికారులు ఉన్నారు.



మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం



మల్హర్, సెప్టెంబర్ 22 ప్రజాకలం ప్రతినిధి..అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన మండలంలోని కొండంపేట గ్రామానికి చెందిన వార్డు సభ్యులు కోడిశాల మల్లేష్ కుటుంబాన్ని మంగళవారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. మలహర్ రావు మండల మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాస్ రావు మల్లేష్ కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పి ఆర్థిక సాయం అందించారు. మల్లేష్ మృతిపట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.కుటుంబానికి తమ వంతు అండగా ఉంటామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మలహర్ రావు మండల మాజీ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎండీ తాజోద్దీన్, మంథని మార్కెట్ మాజీ డైరెక్టర్ బోయినీ రాజన్న యాదవ్, బీఆర్ఎస్ కొండంపేట మాజీ సర్పంచ్ అడ్డూరి కుమారస్వామి, బీఆర్ఎస్ నాయకులు పంచిక మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ హిత గణపతి నిమజ్జనంతో

ఆదర్శంగా నిలిచిన బొండ్రాట్ గ్రామం!



తానూర్, సెప్టెంబర్ 22(ప్రజా కలం): పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా భక్తిశ్రద్ధలతో గణేశుడికి వీడ్కోలు పలుకుతూ, తానూర్ మండలం బొండ్రెట్ గ్రామం సమాజానికి చక్కటి ఆదర్శంగా నిలిచింది, 'స్వచ్ఛతా హి సేవా–2026' కార్యక్రమంలో భాగంగా మంగళవారం బొండ్రెట్‌లో పర్యావరణ హిత గణపతి నిమజ్జన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు, పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజల్లో స్వచ్ఛత, పచ్చదనం మరియు పర్యావరణ పరిరక్షణపై విస్తృత అవగాహన కల్పించారు,ఈ సందర్భంగా "మొక్క నాటడం – పర్యావరణాన్ని కాపాడడం" అనే సందేశంతో నిమజ్జన ప్రాంగణంలో ప్రతినిధులు, గ్రామస్థులు మొక్కను నాటారు,నాటిన ప్రతి ఒక్కరూ దాన్ని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు, పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించవచ్చని స్పష్టం చేశారు,స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాలని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని కోరారు, స్వచ్ఛతతో ప్రజలను భాగస్వాములను చేస్తూ, పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా 'స్వచ్ఛ భారత్ – వికసిత భారత్' అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్, స్థానిక సర్పంచ్ షిండే రవీందర్ పటేల్,నాయకులు నాగేందర్ పటేల్, కార్యదర్శి తిరుపతి రెడ్డి, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులు, భారత్‌మాల జాతీయ రహదారి, రైల్వే లైన్ డబ్లింగ్, పారిశ్రామిక ప్రాజెక్టుల భూసేకరణ పనులను వేగవంతం చేయాలి



మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 22:

మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భారత్‌మాల, జాతీయ రహదారులు, రైల్వే లైన్ డబ్లింగ్, బ్రహ్మోస్ క్షిపణి తయారీ కర్మాగారం, కురుమూర్తి దేవాలయ అభివృద్ధి, ఎం.జి.కె.ఎల్.ఐ, లక్ష్మీదేవిపల్లి, అజిలాపూర్ ఎత్తిపోతల ప్రాజెక్టులతో పాటు ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన భూసేకరణ, పునరావాస కార్యక్రమాల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. మహబూబ్‌నగర్ రూరల్, భూత్పూర్, దేవరకద్ర మండలాల్లో రైల్వే భూసేకరణకు సంబంధించిన అవార్డులు, పరిహారం చెల్లింపులు, ఖాతా ధ్రువీకరణ, న్యాయస్థాన కేసులు, వివాదాస్పద భూముల వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించి, కోర్టు కేసులు, ఇతర వివాదాలను స్పష్టంగా వర్గీకరించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.భూత్పూర్ మండలంలో భారత్ మాల జాతీయ రహదారి భూసేకరణపై స్థానికుల సమస్యలను పరిష్కరించేందుకు భూ యజమానులతో సమావేశం నిర్వహించాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

బ్రహ్మోస్ క్షిపణి తయారీ కర్మాగారానికి సంబంధించిన ప్రైవేట్ భూముల సర్వేను అదనపు సర్వేయర్లను నియమించి పది రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. కురుమూర్తి దేవాలయ అభివృద్ధి, అమర్‌రాజా పరిశ్రమ రహదారి, లక్ష్మీదేవిపల్లి, అజిలాపూర్ ప్రాజెక్టుల భూసేకరణ, పరిహారం చెల్లింపులను కూడా వేగవంతం చేయాలని సూచించారు. భూసేకరణలో ఏ దశలోనూ జాప్యం జరగకుండా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుసూదన్ నాయక్, జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని,భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామిరెడ్డి,ఆర్.డి.ఓ నవీన్,వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

గర్భసంచి ఆపరేషన్‌కు వెళ్లి మహిళ మృతి..

- సాయి సుప్రియ ఆసుపత్రి ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన..

- వైద్య నిర్లక్ష్యమే కారణమని ఆరోపణ



నిర్మల్ సెప్టెంబర్ 22 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

నిర్మల్ జిల్లా తానూర్ మండలం ఝరి (బి) గ్రామానికి చెందిన రుక్మాబాయి (35) కడుపునొప్పితో బాధపడుతూ భైంసా పట్టణంలోని సాయి సుప్రియ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తన భార్య మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రుక్మాబాయికి కడుపునొప్పి తీవ్రంగా ఉండటంతో గత వారం సాయి సుప్రియ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యుడు రజనీకాంత్ పరీక్షలు, స్కానింగ్ నిర్వహించిన అనంతరం గర్భసంచిలో పెద్ద కణితి ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వైద్యుల సూచన మేరకు కణితిని తొలగించేందుకు ఆపరేషన్ నిర్వహించిన అనంతరం చికిత్స అందించి రెండు రోజుల క్రితం ఆమెను ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అయితే ఇంటికి వెళ్లిన తర్వాత మళ్లీ కడుపునొప్పి తీవ్రం కావడంతో రుక్మాబాయిని తిరిగి ఆసుపత్రికి తీసుకువచ్చారు. స్కానింగ్‌లో గర్భసంచిలో ఇన్ఫెక్షన్ ఉన్నట్లు గుర్తించిన నేపథ్యంలో మరోసారి ఆపరేషన్ నిర్వహించినట్లు వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపినట్లు సమాచారం. రెండో ఆపరేషన్ అనంతరం ఉదయం వైద్యుడు రోగిని పరిశీలించినప్పుడు మాట్లాడుతున్నారని, కొద్దిసేపటి తర్వాత ఫిట్స్ రావడంతో అత్యవసర చికిత్స అందించినప్పటికీ మృతి చెందినట్లు వైద్యుడు రజనీకాంత్ తెలిపినట్లు సమాచారం.

కుటుంబ సభ్యుల ఆరోపణలు..అయితే వరుసగా రెండుసార్లు ఆపరేషన్ చేయాల్సి రావడం, చికిత్సలో లోపాలు ఉండటం వల్లే రుక్మాబాయి మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. వైద్య నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆసుపత్రి ఎదుట రోడ్డుపై ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకుని ఆసుపత్రి వైద్యుడితో మాట్లాడి వివరాలు సేకరించినట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

రూ.8 లక్షల పరిహారానికి అంగీకారం?

ఆందోళన నేపథ్యంలో భైంసా డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కుటుంబ సభ్యులతో చర్చలు జరిపినట్లు సమాచారం. మృతురాలి పిల్లల భవిష్యత్ కోసం రూ.8 లక్షలను వారి పేర్లపై డిపాజిట్ చేయడానికి అంగీకరించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో ఆందోళనను విరమించి మృతదేహాన్ని అంత్యక్రియల కోసం స్వగ్రామమైన ఝరి (బి)కి తీసుకెళ్లినట్లు తెలిసింది.

గత ఘటనలపై కూడా విచారణ జరపాలని డిమాండ్

ఇదిలా ఉండగా, సాయి సుప్రియ ఆసుపత్రిలో గర్భసంచి ఆపరేషన్లకు సంబంధించి గతంలోనూ పలువురు మహిళలు మృతి చెందినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా ధృవీకరించిన వివరాలు వెలువడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో గతంలో జరిగిన ఇలాంటి ఘటనలపై కూడా సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు వైద్య సంఘాల స్థాయిలో రాజీ చర్చలు జరగడం కంటే, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

మృతురాలి కుటుంబ సభ్యుల ఆరోపణలు, వైద్యుల వివరణ, పోలీసుల దర్యాప్తు, వైద్య ఆరోగ్యశాఖ విచారణలో వెలువడే వాస్తవాల ఆధారంగానే ఘటనకు గల అసలు కారణాలు స్పష్టమయ్యే అవకాశం ఉంది. ఈ ఘటనపై సమగ్ర వైద్య విచారణ జరిపి నివేదికను బహిరంగంగా వెల్లడించాలని బాధిత కుటుంబం కోరుతోంది.

గణేష్ నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు

- ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ఖమ్మం, సెప్టెంబర్ 22(ప్రజా కలం ప్రతినిధి)

జిల్లావ్యాప్తంగా నేడు నిర్వహించనున్న వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిపేందుకు జిల్లా యంత్రాంగం అన్ని రకాల విస్తృత ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. నిమజ్జన ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించేందుకు వివిధ శాఖల అధికారులను ఇన్‌ఛార్జ్‌లుగా నియమించినట్లు ఆయన అన్నారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తగినంత మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.

నిమజ్జనం కోసం 18 రన్నింగ్/రెగ్యులర్ క్రేన్లు, 2 రొటేటింగ్ క్రేన్లను అందుబాటులో ఉంచారన్నారు. గ్యాస్ కట్టర్లు, స్పేర్ డ్రైవర్లు, సాంకేతిక సిబ్బందిని షిఫ్టుల వారీగా కేటాయించినట్లు తెలిపారు.

మత్స్య శాఖ, విపత్తు నిర్వహణ శాఖ సమన్వయంతో నిమజ్జన పాయింట్ వద్ద నిపుణులైన 150 మంది గజ ఈతగాళ్ళను, లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్స్, ట్యూబులు, త్రాళ్ళు మరియు రక్షణ పడవలు షిఫ్ట్ ల వారీగా అందుబాటులో ఉంచామన్నారు.

మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల ద్వారా నిమజ్జన మార్గాల్లో పారిశుధ్యం, నిరంతర తాగునీటి సరఫరా, తాత్కాలిక దీపాలు, బారికేడింగ్ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

ఊరేగింపు మార్గాల్లో దారికి అడ్డుగా ఉన్న విద్యుత్ కేబుల్స్, లో-హ్యాంగింగ్ వైర్లను సరిచేసి, విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు, సిబ్బంది నియమించామన్నారు.

ప్రథమ చికిత్స కేంద్రాలు, ప్రత్యేక వైద్య బృందాలు, కాటు (పాము/కుక్క) మందులు మరియు 108 అంబులెన్స్‌లను 24 గంటల పాటు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. నిమజ్జన ప్రాంతాల్లో ఫైర్ ఇంజన్లు, రెస్క్యూ వాహనాలు సిద్ధంగా ఉంచమన్నారు.

భక్తులందరూ సూచించిన రూట్ మ్యాప్ ప్రకారం నిమజ్జన ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. అధికారులకు, పోలీసులకు సహకరించి గణేష్ నిమజ్జన మహోత్సవాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

జడ్పీ హైస్కూల్‌లో స్టడీ బెంచ్‌ల పంపిణీ

- విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 22 (ప్రజా కలం): నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు స్టడీ బెంచ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్టడీ బెంచ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యనభ్యసించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, వైస్ చైర్మన్ బాదం రమేష్, పట్టణ అధ్యక్షుడు జక్కా రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, వార్డు కౌన్సిలర్ నిజాం, కౌన్సిలర్ పడిగే శంకర్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



టూరిజం క్లబ్ పోటీల్లో తాడిచర్ల విద్యార్థుల ప్రతిభ

ఐదుగురు విద్యార్థులకు జిల్లా స్థాయిలో విజయం



మల్హర్, సెప్టెంబర్ 22 ప్రజాకలం ప్రతినిధి... ప్రపంచ పర్యాటక దినోత్సవం–2026 సందర్భంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువ టూరిజం క్లబ్ పోటీల్లో తాడిచర్ల విజయదేవి కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. డాక్యుమెంటరీ విభాగంలో శివమణి, సందేశ్, ఈశ్వర్ విజేతలుగా నిలవగా, వ్యాసరచన విభాగంలో బి. స్వేత, హారిక విజయం సాధించారు.కళాశాల ప్రిన్సిపాల్ విజయదేవి ప్రోత్సాహం, మార్గదర్శకత్వంతో పోటీల్లో పాల్గొని జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచినట్లు విద్యార్థులు తెలిపారు. విజయం సాధించిన ఐదుగురు విద్యార్థులను కళాశాల అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

మిషన్ భగీరథ నీటి సరఫరాపై ఎమ్మెల్యే సమీక్ష

ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి



నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 22 (ప్రజా కలం): నియోజకవర్గంలో మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న సమస్యలపై ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. నాగర్‌కర్నూల్‌లోని మిషన్ భగీరథ పంప్‌హౌస్‌ను సందర్శించిన ఆయన నీటి సరఫరా పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.పలు ప్రాంతాల్లో తక్కువగా నీరు సరఫరా కావడానికి గల కారణాలపై ఆరా తీసిన ఎమ్మెల్యే.. లైన్‌మెన్లు, వాటర్‌మెన్లు, సంబంధిత సిబ్బందితో క్షేత్రస్థాయి సమస్యలను చర్చించారు. పైప్‌లైన్ల పరిస్థితి, సాంకేతిక సమస్యలు, నీటి పంపింగ్ సామర్థ్యం, సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాలపై వివరాలు సేకరించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత పెంచి, ఎక్కడైనా నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడితే తక్షణమే స్పందించాలని సూచించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

ఆల్లపల్లిలో నూతన వీధి దీపాలు ప్రారంభించిన సర్పంచ్ వాసం సుస్మిత

అన్ని గ్రామాల్లో వెలుగులు నింపుతాం : సర్పంచ్ వాసం సుస్మిత

ఆల్లపల్లి,సెప్టెంబర్ 22(ప్రజాకలం) ఆల్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రతి గ్రామంలో మెరుగైన వెలుతురు, ప్రజల భద్రత కోసం వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నామని స్థానిక సర్పంచ్ వాసం సుస్మిత అన్నారు. మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన వీధి దీపాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాత్రి వేళల్లో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రధాన వీధులు, అవసరమైన ప్రాంతాల్లో తగిన వెలుతురు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని సర్పంచ్ వాసం సుస్మిత తెలిపారు. వీధి దీపాల ఏర్పాటుతో రాత్రి వేళల్లో ప్రజలకు మరింత భద్రత, సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసం శ్రీకాంత్, శ్రీరామ్ సంపత్, నిట్టా నవీన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు



భోసి గ్రామంలో భక్తిపరవశం

- కిటకిటలాడిన కర్ర వరసిద్ధి వినాయకుని ఆలయం

- వైభవంగా ఆధ్యాత్మిక పూజలు,

- దాతల మహా అన్నదానం.. ప్రత్యేక ఆకర్షణగా

- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



తానూర్ ,సెప్టెంబర్ 22(ప్రజా కలం): మండలంలోని భోసి గ్రామంలో వేలసిన శ్రీ కర్ర వరసిద్ధి వినాయకుని ఆలయం భక్తుల జయజయధ్వానాలతో, భక్తి ఆధ్యాత్మిక శోభతో పులకించిపోయింది, స్వామివారిని దర్శించుకునేందుకు ప్రతినిత్యం పరిసర ప్రాంతాల నుంచే కాకుండా దూరప్రాంతాల నుంచి సైతం భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు, స్వామివారి దర్శనార్థం క్యూలైన్లలో వేచి ఉండి, ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కుబడులు చెల్లించుకుంటున్నారు,

ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం.. ఈ పూజా మహోత్సవాల సందర్భంగా పలువురుఉదార మనస్కులైన దాతలు స్వామివారి ప్రాంగణంలోభారీ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు,ఆలయానికి విచ్చేసిన భక్తులకు, యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు సకల ఏర్పాట్లు చేశారు, వేలాది మంది భక్తులు స్వామివారిప్రసాదాన్ని స్వీకరించి, దాతల సేవలను అభినందించారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు.. ఆధ్యాత్మిక వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి, ప్రత్యేకించి ముథోల్ రవీంద్ర స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, భక్తి గీతాలాపనలు మరియు నాటికలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి, విద్యార్థుల ప్రతిభను, ప్రదర్శనలను చూసి ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు ముగ్ధులై, వారిని ప్రత్యేకంగా అభినందించారు, గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనడంతో ఆలయ ప్రాంగణమంతా వినాయక నామస్మరణతో మార్మోగింది,ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పాఠశాల యాజమాన్యం మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

దిల్‌సుఖ్‌నగర్ కా రాజా మండపంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

దిల్‌సుఖ్‌నగర్ సెప్టెంబర్ 22 (ప్రజా కలం న్యూస్) ఎల్బీనగర్ నియోజకవర్గం దిల్‌సుఖ్‌నగర్‌లో వీర్ హనుమాన్ సేన అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సంతోష్ రెడ్డి, గోపి, భరత్ గౌడ్, దీక్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 5000 మందికి పైగా భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భక్తులకు సేవ చేస్తున్న సంతోష్ రెడ్డి, గోపి, భరత్ గౌడ్, దీక్షిత్ రెడ్డిలకు వీర్ హనుమాన్ సేన అసోసియేషన్ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వారి సేవా భావాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీర్ హనుమాన్ సేన అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జన శోభాయాత్రలు..

నృత్యాలు, ఆధ్యాత్మిక కోలాహలం నడుమ ప్రశాంతంగా ముగిసిన వేడుకలు



తానూర్, సెప్టెంబర్ 22(ప్రజా కలం):

తానూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక నిమజ్జన శోభాయాత్రలు భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక ఉత్సాహంతో వైభవంగా సాగాయి. మంగళవారం బోరిగాం, బెంబర్, జౌలా (బి), బోండ్రెట్ గ్రామాల్లో గణేశ్ విగ్రహాలకు గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చోట్ల భారీ అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు, అనంతరం నిర్వహించిన శోభాయాత్రలు కన్నులపండువగా సాగాయి. డీజే సిస్టమ్ పాటలకు అనుగుణంగా యువకులు చేసిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు శోభాయాత్రల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోలీసుల కట్టుదిట్టమైన బందోబస్తు నడుమ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఈ వేడుకల్లో స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి వీడ్కోలు పలికారు.



మొక్కు తీర్చుకునేందుకు వెళ్ళి.. మృత్యు ఒడికి చేరి..

సమయం లేదంటూ వెళ్ళి.. మృత్యు ఒడిలో చేరి

మాకు అండ ఎవరంటూ కన్నీరుమున్నీరై మృతుడి భార్య ఉమ

గోదావరిలో పడి వ్యక్తి మృతి - గొల్లగుడెం గోదావరి ఒడ్డున మృత దేహం లభ్యం





ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, సెప్టెంబర్ 22:


నేను తోడు వస్తాను అంటే వద్దన్నావు, సమయం లేదని చెప్పి.. దేవుడికి మొక్కు తీర్చుకునేందుకు వెళ్ళి తిరిగి రాని లోకాలకు వెళ్ళవయ్యా... మాకు అండ ఎవరయ్యా..... ఇప్పుడు ఎలా బతకాలి..మమ్మల్ని వదిలిపెట్టి వెళ్ళావంటూ కన్నీరు మునీరవుతున్న వినయ కుమారి నిచూసి అందరి హృదయాలు కదిలించబడ్డాయి. ఈ హృదయ విదారక సంఘటన ఎటపాక మండలం తోటపల్లి లో చోటుచేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం తోటపల్లి గ్రామానికి చెందిన తూము రాజేష్ (40), వృత్తి రీత్యా సీతాపురంలో మెడికల్ షాపు నిర్వహిస్తున్నారు. సోమవారం చింతూరు లో మెడికల్ షాపు నిర్వాహకుల సమావేశానికి హాజరవ్వాలని సిద్ధం అవుతున్నారు. అతనికి ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం రాయిగూడెం శివాలయంలో, చిన్న అరుణాచలం గా పేరొందిన భద్రాచలం లో మొక్కలు ఉన్నాయి. కాగా చింతూరు మీటింగ్ కంటే ముందు రాయిగుడెం శివాలయంలో మొక్కు తీర్చుకుని తిరిగి వచ్చాక మీటింగ్ కి వెళ్తా అన్నాడు. అతనితో పాటు భార్య ఉమ వస్తాను అన్నది. దీంతో అప్పటికే ఆలస్యం అవుతుందని త్వరగా శివాలయానికి వెళ్లి మొక్కు సమర్పించి, మీటింగ్ చూసుకుని సాయంత్రం 5 గంటలకు వస్తానని వెళ్ళాడు. సమయం 6గంటలు దాటిన ఫోన్ చేయకపోవడం, ఇంటికి రాకపోవడంతో ఓ వైపు మెడికల్ షాపు నిర్వాహకులు, కుటుంబీకులు ఫోన్ చేస్తున్న రాజేష్ ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో అనుమానం వచ్చి. కుక్కునూరు మండలం కమ్మరిగూడెం లో ఉన్న రాజేష్ అత్తగారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. చరవాణి సంకేతాలు ఆధారంగా శివాలయం వద్దకు వెళ్ళిచూడగా స్థలంలో కారు, చరవాణి, దుస్తులు, పాదరక్షలు, అతనికి సంబంధించి ఇతర వస్తువులు గుర్తించారు. వెంటనే కుటుంబికులందరూ జాలర్ల సహాయంతో రాయిగూడెం నుంచి గాలింపు చర్యలు చేపట్టారు, ఇందులో భాగంగా మంగళవారం గాలింపు చర్యలు కొనసాగించారు. ఈ క్రమంలో ఎటపాక మండలం గొల్లగూడెం గోదావరి ఒడ్డున మృత దేహాన్ని గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో శవ పరీక్షలు నిర్వహించి మృతుడి కుటుబికులకు మృతదేహాన్ని అప్పగించారు. రాజేష్ కి పదోతరగతి చదువుతున్న కి జితీష్, ఐదో తరగతి చదువుతున్న ధన్వి శ్రీ ఉన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తండ్రి ఉన్నారు.

రాజేష్ అందరితో కలివిడిగా ఉండటంతో తోటపల్లి గ్రామం మొత్తం జన సంద్రంగా మారింది. బంధుమిత్రులు, కుటుంబ సభ్యుల హాహాకారాలు, అర్థనాదాలతో తోటపల్లి గ్రామం శోక సంద్రంగా కనిపించింది. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబీకుల పిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.... రాజేష్ మృతికి మీడియా సంఘాలు, పలువురు నివాళి అర్పించి, సంతాపం తెలియజేశారు.

ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు ఆత్మహత్యయత్నం

విద్యాశాఖ అధికారి ఒత్తిళ్లతోనే ఆత్మహత్యయత్నమా? - సమావేశం జరుగుతుండగా జరిగిన ఘటన





గొల్లపల్లి సెప్టెంబర్ 22 ప్రజాకలం ప్రతినిధి గొల్లపల్లి మండల కేంద్రంలో బాలుర పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశం జరుగుతుండగా చిల్వకోడుర్ ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్ ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో సదరు ప్రాధానోపాధ్యాయుడు నిద్ర మాత్రలు తీసుకున్నట్లు గమనించిన తోటి ఉపాధ్యాయులు వెంటనే స్పందించి, అతన్ని చికిత్స నిమిత్తం జగిత్యాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. పని ఒత్తిడి కారణంగానే తాను ఈ చర్యకు పాల్పడినట్లు తోటి ఉపాధ్యాయుల వద్ద తెలిపినట్లు సమాచారం. అయితే ఆత్మహత్యాయత్నానికి విద్యాశాఖ ఉన్నతాధికారి, ఓ ఉపాధ్యాయుడి ఒత్తిడి వల్లనే తాను తీవ్ర మానసిక వేదనకు గురైనట్లు సూసైడ్ నోట్ లో పేర్కొన్నట్లు సమాచారం. తనను టార్గెట్ చేయడం వల్లే ఈ పరిస్థితికి వెళ్లినట్లు బాధిత ఉపాధ్యాయుడు పేర్కొన్నట్లు సమాచారం.మరోవైపు చిల్వకోడుర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు చెబుతున్నారు. విద్యార్థులకు నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని సూచిస్తున్న ప్రభుత్వం దానికి అనుగుణంగా అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల నియామకం సాధ్యం కాకపోతే కనీసం విద్యా వాలంటీర్లనైనా నియమించి పాఠశాలల్లో బోధనకు ఆటంకం లేకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నారు. ఉపాధ్యాయుడి ఆత్మహత్యాయత్నానికి దారితీసిన పరిస్థితులపై పూర్తిస్థాయి విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని వలువురు కోరుతున్నారు.

వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టుకు ఫుల్ క్రేజ్



వరంగల్ : తెలంగాణ కాంగ్రెస్‌లో ఏ పోస్టుకు లేనంత క్రేజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులకు ఉంటుంది. వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి.. ఒక లక్కీ పోస్ట్‌గా భావిస్తుంటారు నేతలు. ఎందుకంటే పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు పనిచేసిన లీడర్లు ఉన్నత స్థానాలకు ఎదుగుతారనే సెంటిమెంట్ ఉంది. ప్రస్తుతం మంచి పొజిషన్‌లో ఉన్న నేతలంతా కూడా తెలంగాణ ఏర్పడిన తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసినవారే. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు అజారుద్దీన్, పొన్నం ప్రభాకర్ ఇలా అందరూ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా పనిచేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదట వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి తర్వాత పీసీసీ చీఫ్‌గా రికార్డ్ స్థాయిలో ఏడేళ్లు పని చేశారు. తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన భట్టి విక్రమార్క సీఎల్పీ లీడర్ అయ్యారు. ఇప్పుడు డిప్యూటీ సీఎంగా ఉన్నారు. ఇక రేవంత్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి చేపట్టి తర్వాత.. పీసీసీ చీఫ్.. ఆ తర్వాత సీఎం అయ్యారు. మహేష్ కుమార్ గౌడ్ కూడా వర్కింగ్ ప్రెసిడెంట్ తర్వాత పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. త్వరలో ఆయనకు కూడా ప్రమోషన్ దక్కబోతుందని ప్రచారం నడుస్తోంది. ఇలా వర్కింగ్ ప్రెసిడెంట్లుగా పనిచేసిన వారికి తర్వాత లక్కీ ఛాన్స్ ఉంటుందనే బలమైన నమ్మకం ఉండటంతో.. ఆశావహుల జాబితా పెరిగిపోతోంది. ప్రపంచ పటాలు పరిశీలించండిముఖ్య నేతలు కూడా తమ వారికి వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇప్పించుకునేందుకు లాబీయింగ్ చేస్తున్నారట. అయితే, ఈ పోస్టుల నియామకం కోసం పెద్ద కసరత్తే జరుగుతోందట. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులకు పోటీ పడుతున్న పలువురు పేర్లపై అభ్యంతరాలు వ్యక్తం చేశారట. దీంతో దాదాపు రెండేళ్లుగా ఈ పదవుల నియామకం పెండింగ్‌లో పడుతూ వచ్చింది. అనేక రకాల చర్చల తర్వాత.. వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకానికి పార్టీ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందనే టాక్ బలంగా వినిపిస్తుంది. ప్రస్తుతం ఇంచార్జ్‌గా ఉన్న మీనాక్షి నటరాజన్ లండన్ వెళ్తున్నారు. ఇప్పటికే వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులపై ఆమె హైకమాండ్‌కు రిపోర్ట్ ఇచ్చేశారట. అన్ని సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలని అధిష్టానం భావిస్తోందట. రెడ్డి సామాజిక వర్గం నుంచి సీఎం రేవంత్ తన స్నేహితుడు రోహిణ్ రెడ్డి కోసం పట్టు బట్టడంతో.. ఇంచార్జ్ మీనాక్షి కూడా ఓకే చెప్పారట. మైనారిటీ వర్గం నుంచి సీఎం రేవంత్.. తన సన్నిహితుడు ఫహీం ఖురేషి పేరు ప్రతిపాదిస్తే ఇంచార్జ్ మీనాక్షి బ్రేక్ వేశారట. ఈ విషయంలో సీఎం కూడా వెనక్కి తగ్గారట. మైనారిటీ వర్గం నుంచి ఓబేదుల్లా కొత్వాల్ పేరు ఖరారైందట. ఎస్టీ వర్గం నుంచి ఎంపీ బలరాం నాయక్.. ఎస్సీ వర్గం నుంచి సంపత్ కుమార్ పేర్లను ఫిక్స్ చేశారని అంటున్నారు.వర్కింగ్ ప్రెసిడెంట్లతో పాటు పెండింగ్‌లో ఉన్న ప్రచార కమిటీ, మిగిలిన జనరల్ సెక్రటరీలు, వైస్ ప్రెసిడెంట్ పోస్టులను కూడా భర్తీ చేయబోతున్నారట. నామినేటెడ్ పోస్టులకు కూడా హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని చర్చించుకుంటున్నారు. ఈ నియామకాలన్నింటినీ వారం రోజుల్లోగా పూర్తి చేయాలని భావిస్తున్నారట పార్టీ పెద్దలు. ఈ సారైనా వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులకు గ్రహణం వీడుతుందో.? మళ్లీ ఏదైనా బ్రేకులు పడుతాయో.? చూడాలి మరి.

76 జీవో అమలు చేసి సింగరేణి కార్మికులకు పట్టాలు ఇవ్వాలి

రామగుండంలో 1800 మెగావాట్ల పవర్ ప్లాంట్ నిర్మించాలి: ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్

గోదావరిఖని: సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలు చేయాలని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ కోరారు. సింగరేణి కార్మికుల సమస్యలను ప్రస్తావించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.. 76 జీఓను అమలు చేసి సింగరేణి కార్మికులకు పట్టాలు ఇస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా సింగరేణి మారు పేర్ల సమస్యపై కమిటీ ఏర్పాటు చేసి, అర్హులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పినందుకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.సింగరేణి పరిధిలో సుమారు 50 వేల క్వార్టర్లు ఉన్నాయని, వాటిలో సుమారు 28 వేల క్వార్టర్లలో కార్మికులు నివసిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. అనేక సింగరేణి క్వార్టర్లు శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారుతున్నాయని, కొత్తగా ఇళ్ల నిర్మాణానికి తగిన అవకాశాలు లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.సింగరేణి కార్మికుల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. గతంలో పరిశ్రమలు, గనుల కారణంగా అభివృద్ధి చెందిన అనేక ప్రాంతాలు ప్రస్తుతం మారుతున్న పరిస్థితుల్లో ఖాళీగా ఉన్న భూములను గుర్తించి, వాటిని కార్మికుల గృహ నిర్మాణానికి వినియోగించే అవకాశం కల్పించాలని సూచించారు.కార్మికులకు సుమారు 100 గజాల స్థలం కేటాయించి, వారి హెచ్ఆర్ఏ, ఇతర ప్రయోజనాలను వినియోగించుకునే విధంగా గృహ నిర్మాణానికి అవకాశం కల్పిస్తే సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఇందుకు అవసరమైన రుణ సదుపాయాన్ని కూడా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.రామగుండం నియోజకవర్గానికి మంజూరైన క్రీడా రోడ్ల పనులు టెండర్లు పూర్తయినప్పటికీ ఏడాది కాలంగా ప్రారంభం కాకపోవడంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.రోడ్ల పనులకు టెండర్లు పూర్తయిన తర్వాత రివైజ్ చేసి, కాంట్రాక్ట్ ప్రక్రియ పూర్తిచేసి తిరిగి హైపవర్ కమిటీకి పంపించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ అంశంపై సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదని సభ దృష్టికి తీసుకువచ్చారు.

మహిళా సాధికారతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల : మహిళా సాధికారతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, మహిళా సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని వంజరుపల్లి గ్రామంలో 10 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న శ్రీ లక్ష్మీపార్వతి మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్ శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.వంజరిపల్లి గ్రామ ఉప సర్పంచ్ తిరుపతి కి ఇటీవలె గుండె శస్త్ర చికిత్స కాగా వారిని జగిత్యాల ఎమ్మెల్యే పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ...మహిళల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, మహిళల సాధికారతే ప్రభుత్వ ధ్యేయమని, మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో పాటు వడ్డీ లేని రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేసిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల రూరల్ ఎస్ఐ ఉమా సాగర్ బందోబస్తు నిర్వహించారు.

అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు

మహేశ్వరం, సెప్టెంబర్ 22,(ప్రజా కలం)

మహేశ్వరం మండలం ఆకన్‌పల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నవరాత్రుల సందర్భంగా ప్రతిష్ఠించిన వినాయకుడికి నిర్వాహకులు



ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నతుప్ర గ్రామ సర్పంచ్ రాజు గొల్లూరి, మాన్సన్‌పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఏర్పుల శ్రీశైలం, అమీర్‌పేట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రవీణ్, కాట్రావత్ వీరేందర్, కట్రావత్ ప్రభు, కావాలి శేఖర్, చాకలి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నవరాత్రుల సందర్భంగా భక్తిశ్రద్ధలతో పూజలందుకుంటున్న గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, క్షేమంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక నవరాత్రుల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. యువత ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని క్రమబద్ధంగా నిర్వహించడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోల్లెపాక లక్ష్మణ్, జంగయ్య, దేవేందర్, రమేష్, యాదయ్య, రవీందర్, సంజీవ, పోచయ్య, భాస్కర్, రమేశ్, సందీప్, అంజయ్య, నర్సింహా, కార్తిక్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మర్ ఐడీ ఉంటేనే పంట కొనుగోలు.

డిజిటల్ క్రాప్ బుకింగ్, ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకోవాలి.

సహాయ వ్యవసాయ సంచాలకులు బాబు నాయక్.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 22.

రైతులందరూ డిజిటల్ క్రాప్ బుకింగ్‌తో పాటు ఫార్మర్ రిజిస్ట్రీని తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు బాబు



నాయక్ సూచించారు. మంగళవారం రాంసాగర్ గ్రామంలో జరుగుతున్న డిజిటల్ క్రాప్ బుకింగ్, ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట వివరాలను డిజిటల్ క్రాప్ బుకింగ్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులు గ్రామాల్లో అందుబాటులో ఉన్న ప్రైవేట్ సర్వేయర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి పంట నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలన్నారు. ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకుని ఫార్మర్ ఐడీ పొందాలని తెలిపారు. పంటల కొనుగోలుకు ఫార్మర్ ఐడీ అవసరం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్. నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష, రాంసాగర్ సర్పంచ్ నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


బాలాపూర్ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మహేశ్వరం, సెప్టెంబర్ 22,(ప్రజా కలం)

మహేశ్వరం మండలం బాలాపూర్ లో కొలువుదీరిన గణనాథుడిని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ ఏడాది బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఒడిశాలోని ప్రసిద్ధ పూరీ జగన్నాథ్ ఆలయ నమూనాలో అత్యంత సుందరంగా, భక్తిభావం ఉ



ట్టిపడేలా మండపాన్ని తీర్చిదిద్దారు.ఆలయ నమూనాను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. ఇంత భారీ, అందమైన మండపాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పారిజాత నర్సింహారెడ్డి మైలార్ దేవ్ పల్లి డివిజన్, శంషాబాద్ మున్సిపల్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఉత్సవ సమితి సభ్యులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



రాజేష్ మృతిపై ఎన్‌హెచ్‌ఆర్సీలో పిటిషన్

ఈశ్వరమ్మ ఫోన్‌పై విచారణకు డిమాండ్

మృతుడు రాజేష్ మృతి పై సమగ్రమైన విచారణ జరిపించాలి

ఫోకస్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శివ కుమార్

ఎల్‌బీనగర్ : ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన రాజేష్ మృతిపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్‌ఆర్సీ)లో పిటిషన్ దాఖలు చేసినట్లు మానవ హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంపల్లి శివకుమార్ తెలిపారు. రాజేష్ మృతిపై స్వయంచాలకంగా కేసు నమోదు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని పిటిషన్‌లో కోరినట్లు వెల్లడించారు.రాజేష్ మృతికి సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు వనస్థలిపురం ఏసీపీ, సంబంధిత సీఐలను కలిసి ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నట్లు శివకుమార్ తెలిపారు.ఇదిలా ఉండగా.. యాదగిరిగుట్ట బోర్డు సభ్యురాలు ఈశ్వరమ్మ యాదవ్ వ్యవహారంపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రాజేష్ తల్లికి ఈశ్వరమ్మ యాదవ్ ఎందుకు ఫోన్ చేశారు? ఫిర్యాదు చేయాలని ఎందుకు సూచించారు? రాజేష్ కుటుంబంతో ఆమెకు ఉన్న సంబంధం ఏమిటి? అనే అంశాలపై స్పష్టత రావాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ నాయకురాలిగా ప్రజలకు సలహా ఇవ్వడం సాధారణమే అయినప్పటికీ.. ప్రత్యేకంగా రాజేష్ తల్లికి ఫోన్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించడంపై విచారణ జరగాలని శివకుమార్ కోరారు. ఈ ఫోన్ సంభాషణకు సంబంధించిన నేపథ్యం, కారణాలను దర్యాప్తులో తేల్చాలని అన్నారు.స్థానికంగా పలువురు రాజకీయ నాయకులు ఉన్నప్పటికీ.. ఈశ్వరమ్మ యాదవ్ ప్రత్యేకంగా ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించడం పలు ప్రశ్నలకు దారితీస్తోందని శివకుమార్ అన్నారు. రాజేష్ మృతికి సంబంధించిన అన్ని కోణాల్లో నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికలలో వైకాపా జెండా ఎగరాలి

రాయచోటి : స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో వైకాపా జెండా ఎగరాలని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో వైఎస్ఆర్సిపి నాయకుల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూప్రజలే తన కుటుంబమని, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.కార్యకర్త కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలవడం తమ పార్టీ బాధ్యత అని స్పష్టం చేశారు. కార్యకర్తపై ఒక్క దెబ్బ పడితే చూస్తూ ఊరుకునేది లేదని, కార్యకర్తల రక్షణకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు.రామాపురం మండల వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సోమవారం గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్న పార్టీ ప్రతినిధులకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాంత్‌రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ హిందూపురం పరిశీలకులు రమేష్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. మండల కన్వీనర్ గడికోట జనార్దన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ..పదవులు, గుర్తింపు కార్డులు కేవలం హోదాకు గుర్తులు కాదని, ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యతకు ప్రతీకలని అన్నారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు తాను, పార్టీ నాయకత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.కరువుతో రైతన్న విలవిల.. ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదు!అన్నమయ్య జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొని రైతులు, ప్రజలు అల్లాడుతున్నారని శ్రీకాంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోవడంతో పాటు మామిడి తోటలు నిట్టనిలువునా ఎండిపోతున్నాయని తెలిపారు. తాగునీరు, సాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం తగిన స్థాయిలో స్పందించడం లేదని విమర్శించారు.తక్షణమే కరువు మండలాలను గుర్తించి సహాయక చర్యలు చేపట్టాలని, అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.రైతులను ఆదుకునేందుకు పంట నష్టపరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా వంటి చర్యలు చేపట్టాలని కోరారు.×30 నెలల పాలనలో కొత్త పెన్షన్ ఎక్కడ? కొత్త ఇల్లు ఎక్కడ?కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 30 నెలలు పూర్తవుతున్నా కొత్తగా ఒక్క పెన్షన్ మంజూరు చేశారా? కొత్తగా ఒక్క ఇల్లు ఇచ్చారా? అని శ్రీకాంత్‌రెడ్డి ప్రశ్నించారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో అర్హులైన వారికి పెన్షన్లు అందించామని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఆరు నెలలకు కొత్త పెన్షన్లు మంజూరు చేసే విధానం కొనసాగిందని గుర్తుచేశారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారని, ప్రజలు ఈ పరిణామాలను గమనించాలని అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో రైతుల పంటల బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించేదని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. పంట నష్టపోయిన రైతులకు సీజన్ ముగిసేలోపే పరిహారం అందేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా ద్వారా రైతులకు అండగా నిలిచామని అన్నారు.

భయం వెనుక కథేంటీ?



హైదరాబాద్ : పార్టీ ఫిరాయింపు ఆరోపణలతో తనను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పును మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. తీర్పు వచ్చిన వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచన లేదని.. తాను ఫైటర్ నని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటానని అన్నారు. అంతలోనే ఏం జరిగిందో కానీ, మరుసటి రోజే తనకు న్యాయం చేయాలంటూ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. డైరీ నంబరు 58219/2026తో పిటిషన్ దాఖలు చేసిన ఆయన, ఇందులో బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని ప్రతివాదిగా చేర్చారు. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ పేరా 2(1)(ఎ), ఆర్టికల్ 191(2) కింద తనను అనర్హుడిగా ప్రకటించడం చట్టవిరుద్ధమని దానం నాగేందర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు.ఎమ్మెల్యేల అనర్హత అంశంలో అసెంబ్లీ స్పీకర్ తీసుకునే నిర్ణయాలను కోర్టులు సమీక్షించడానికి వీలులేదని దానం నాగేందర్ ప్రధాన వాదన. ఒకవేళ సభలోపల సభ్యుడి (ఎమ్మెల్యే) వ్యవహార శైలి ఆధారంగానే స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అసెంబ్లీ వెలుపల సభ్యుడి ప్రవర్తన లేదా ఇతర పార్టీ తరఫున పోటీ చేశారనే ఫిర్యాదులు స్పీకర్ పరిధిలోకి రావన్నారు. ఈ విషయంలో స్పీకర్ తీసుకున్న నిర్ణయమే తుది నిర్ణయమని దానం నాగేందర్ స్పష్టం చేశారు. ఆర్టికల్ 226 కింద హైకోర్టు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవడం సరికాదని తన పిటిషన్‌లో ప్రస్తావించారు.తాను బీఆర్ఎస్ సభ్యత్వానికి రాజీనామా చేయలేదని, అలాగే కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం కూడా తీసుకోలేదని మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేశారు. కేవలం మెడలో మూడరంగుల కండువా వేసుకున్నంత మాత్రాన కాంగ్రెస్‌లో చేరినట్లు భావించకూడదన్నారు. కాగా, ఈ పిటిషన్‌పై తమ వాదనలు విన్నాకే తగిన నిర్ణయం తీసుకోవాలని కోరుతూ బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిలు సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్లు దాఖలు చేశారు. తన పిటిషన్‌ను సాధ్యమైనంత త్వరగా మెన్షన్ చేసి అత్యవసర విచారణ కోరాలని దానం నాగేందర్ తరఫు న్యాయవాదులు కోరారు. హైకోర్టు తీర్పుపై తొలుత ఉపఎన్నికకే తాను సిద్ధమని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటానన్న దానం నాగేందర్, అంతలోనే సుప్రీంకోర్టును ఆశ్రయించడం హాట్ టాపిక్ అవుతోంది. ఇటీవల ఇళ్ల లబ్ధిదారుల లక్కీ డ్రా ఎమ్మెల్యే లేకుండానే చేయడం, తమకు సరిగ్గా విలువ ఇవ్వడం లేదని.. అదే సమయంలో ఎంఐఎం ఎమ్మెల్యేలు అయితే అధికారులు ఉ×చ్చ పోసుకుంటున్నారని అసెంబ్లీలో వ్యాఖ్యానించడం తెలిసిందే. ఇటు బీఆర్ఎస్ ఎలాగూ సీటు ఇవ్వదు. అటు కాంగ్రెస్ లోనూ జూబ్లీహిల్స్‌లో అజారుద్దీన్‌కు ఎదురైన పరిస్థితే ఖైరతాబాద్‌లో తనకు ఎదురవుతుందని దానం భావించారని వినిపిస్తోంది. బై ఎలక్షన్ వచ్చినా కాంగ్రెస్ తనకే బీ ఫారమ్ ఇస్తుందని నమ్మకం లేకపోవడంతో సుప్రీంకోర్టుకు వెళ్లారన్న చర్చ ఊపందుకుంది.పలుమార్లు పార్టీలు మారిన దానం, గతంలో ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ బీఆర్ఎస్‌ను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నించారు. అయితే, ఉపఎన్నికల్లో తనకు మద్దతు లభిస్తుందో లేదోనన్న ఆందోళనతో సుప్రీంకోర్టు మెట్లు ఎక్కారని ప్రచారం జరుగుతోంది.

అన్నీ పార్టీలకు సవాలే..

హైదరాబాద్ : దానం నాగేందర్‌పై అనర్హత వేటుతో ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి అనివార్యంగా మారే ఉపఎన్నిక ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌కు కొత్త ఊపిరి పోస్తుందా లేక మరిన్ని రాజకీయ సమస్యల్లోకి నెడుతుందా అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. పైకి చూస్తే అధికార కాంగ్రెస్‌పై పోరాడేందుకు ఇది ఒక సువర్ణావకాశంలా కనిపించినప్పటికీ, గ్రౌండ్ రియాలిటీ మాత్రం గులాబీ పార్టీకి పెను సవాలును విసురుతోంది. గతంలో పక్కనే ఉన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణం తర్వాత వచ్చిన ఉపఎన్నికలోనూ సెంటిమెంట్, సానుభూతి ఏమాత్రం పనిచేయలేదు. హైదరాబాద్ మహానగర పరిధిలో గ్రామీణ ప్రాంతాల తరహా సాంప్రదాయ రాజకీయాలు, సానుభూతి పవనాలు పనిచేయవన్న విషయం ఆ చేదు ఫలితంతో బీఆర్ఎస్‌కు స్పష్టంగా అర్థమైంది.ఖైరతాబాద్ క్షేత్రస్థాయి సమీకరణాలను నిశితంగా పరిశీలిస్తే ఇక్కడ సంస్థాగతంగా బీఆర్ఎస్ బలం దాదాపు శూన్యమనే చెప్పాలి. గత దశాబ్ద కాలంగా అక్కడ రాజకీయం మొత్తం దానం నాగేందర్ చుట్టూనే తిరిగింది తప్ప, పార్టీకంటూ ప్రత్యేక క్యాడర్ నిర్మాణం బలంగా జరగలేదు. దానంకు నియోజకవర్గంలో ఉన్న బలమైన వ్యక్తిగత అనుచరగణం, స్థానిక బస్తీల్లో ఆయనకున్న వ్యక్తిగత పట్టు కాదనలేని వాస్తవం. దీనికి తోడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఖైరతాబాద్‌లో సంప్రదాయబద్ధంగా ఉన్న పాత ఓటుబ్యాంకు, సంస్థాగత క్యాడర్ తోడవుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో బలమైన లోకల్ కేడర్, సరైన అభ్యర్థి లేని బీఆర్ఎస్‌కు దానం వ్యక్తిగత బలం, కాంగ్రెస్ ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎదుర్కొని నిలబడటం కత్తిమీద సామే అవుతుంది.ఒకవేళ ఈ ఉపఎన్నిక జరిగి, అధికార కాంగ్రెస్ పార్టీ దానం నాగేందర్‌ను నిలబెట్టి మళ్లీ గెలిపించుకుంటే.. అది బీఆర్ఎస్ శ్రేణుల ఆత్మవిశ్వాసాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీస్తుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తనకున్న పట్టు చేజారిపోయిందని, పార్టీ మారిన నేతను కూడా ఓడించలేకపోయామనే బలహీనమైన సంకేతం రాష్ట్రవ్యాప్తంగా వెళ్తుంది.

గజ్వేల్ ఫుట్‌బాల్ క్లబ్ నుంచి జాతీయ స్థాయికి నిశ్చిత

తెలంగాణ జూనియర్ బాలికల ఫుట్‌బాల్ జట్టుకు ఎంపిక



గజ్వేల్: సెప్టెంబర్ 22 (ప్రజా కలం ప్రతినిధి):

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఫుట్‌బాల్ క్లబ్‌కు చెందిన క్రీడాకారిణి నర్సగారి నిశ్చిత తెలంగాణ రాష్ట్ర జూనియర్ బాలికల ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికైంది. సెప్టెంబర్ 10 నుంచి 20 వరకు నిజామాబాద్, హైదరాబాద్‌లో నిర్వహించిన కఠోర శిక్షణ, జాతీయస్థాయి ఎంపిక కార్యక్రమంలో నిశ్చిత ఉత్తమ ప్రతిభ కనబరిచి జట్టులో స్థానం సంపాదించుకుంది.ఈ విషయాన్ని గజ్వేల్ ఫుట్‌బాల్ క్లబ్ కోచ్, సిద్దిపేట జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంగారి గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 25 నుంచి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణ్‌పూర్‌లో నిర్వహించనున్న జాతీయ జూనియర్ బాలికల ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో తెలంగాణ జట్టు పాల్గొననుంది.ఈ పోటీల్లో నిశ్చిత తన ప్రతిభను చాటుకోనుంది.

మండల స్థాయి పోటీల్లో రాయపోల్ పాఠశాలకు ప్రథమ బహుమతి.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 22.

విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక కట్టడాలపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన మండల స్థాయి పోటీల్లో రాయపోల్ పాఠశాల ప్రథమ బహుమతి సాధించింది. సంస్కృతి, కళా ప్రదర్శనలో రాయపోల్ పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది. పర్యావరణ స్కిట్‌లో బేగంపేట పాఠశాలకు ద్వితీయ బహుమతి, వ్యాసరచన పోటీలో కేజీబీవీ పాఠశాల విద్యార్థులు తృతీయ



బహుమతి సాధించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రాజగోపాల్ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక వారసత్వాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను వెలికితీసుకుంటూ సంస్కృతి, వారసత్వ విలువలను తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాయపోల్ ఉపాధ్యాయులు హరీష్, వెంకటేశ్, సుగుణాకర్, శ్రీను, రాములు, బేగంపేట పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు కమలాకర్, కంప్యూటర్ ఆపరేటర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్ గణనాథుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ నేతలు

మాజీ శాసన సభ్యులు జైపాల్ యాదవ్,

సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

మహేశ్వరం సెప్టెంబర్ 22 (ప్రజా కలం)

దేశవ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన బాలాపూర్ గణపతి ఉత్సవాల్లో కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా ప్యానలిస్టు



గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం బాలాపూర్ గణేష్ ఉత్సవ నిర్వాహకులు జైపాల్ యాదవ్, లక్ష్మీ నర్సింహ్మా రెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించి, బాలాపూర్ గణపతి ప్రసిద్ధ లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. బాలాపూర్ గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి,సభ్యులు వంగేటి లక్ష్మా రెడ్డి,చిగురింత శ్రీరాం రెడ్డి,ఎల్లా రెడ్డి,శ్రీనివాస్ గుప్తా,సంపత్,మున్నా, స్నికిత్ రెడ్డి, భక్తులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

హలో ముదిరాజ్ చలో సిరిసిల్ల

26న ముదిరాజ్ సింహ గర్జన మహాసభ

రాజన్న సిరిసిల్ల : ఇల్లంతకుంట మండల కేంద్రం లోని మండల ముదిరాజ్ సంఘం లో ఏర్పాటు చేసిన ముదిరాజ్ సొసైటీ కమ్యూనిటీ సభ్యుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఈ నెల 26వ తారీఖున హలో ముదిరాజ్- చలో సిరిసిల్ల ముదిరాజ్ సింహ గర్జన సభను విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది ఈ సభ ముఖ్య ఉద్దేశం ఆనాటి కాలం నుండి ముదిరాజులు వెనుకబాటు తనానికి మరియు హక్కుల సాధనకు ఈ సభను ఏర్పాటు చేస్తున్నట్టు రాబోయే కాలాలలో ముదిరాజులను రాజకీయంగా ఉద్యోగపరంగా అవకాశాలను కల్పించడానికి రిజర్వేషన్లు (బీసీ – డి నుండి బీసీ – ఏ) లోకి మార్చాలని , ముదిరాజ్ మత్స్యకారులకు వయస్సు 50”స0!! నిండిన ప్రతి ముదిరాజ్ సభ్యునికి పెన్షన్ వచ్చే విధంగా ప్రభుత్వం వెంటనే కృషి చేయాలని ముదిరాజుల బాణీని వినిపించడానికి ఈనెల 26న సిరిసిల్ల ముదిరాజ్ సింహ గర్జనరి సభకు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలిపారు ఈసమావేశంలో ముదిరాజ్ ఇల్లంతకుంట ఫిషరీస్ సొసైటీ అధ్యక్షులు కూనబోయిన బాలరాజు ముదిరాజ్, ఉపాధ్యక్షులు రఘు ముదిరాజ్, ముదిరాజ్ సంఘం -1 అధ్యక్షులు కూనబోయిన దేవయ్య ముదిరాజ్, సొసైటీ ట్రెజరర్ రెగుల కార్తీక్ ముదిరాజ్, ఎంద్ర భుచ్చయ్య, కూనబోయిన శేఖర్, కునబోయిన కనుకరాజు , గంగు రాజు ముదిరాజ్ సభ్యులు పాల్గొన్నారు.



మార్కెట్ కమిటి డైరెక్టర్ సురేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

కందుకూరు, సెప్టెంబర్ 22, (ప్రజా కలం)

మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేందర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి గారు, కందుకూరు మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్, కందుకూరు బీసీ సెల్ ప్రెసిడెంట్ సరికొండ జగన్, కాంగ్రెస్ నాయకులు గుర్రం బాబు, గుర్రం యాదగిరి తదితరులు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సురేందర్ గారు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

సుభాష్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుని నవరాత్రి ఉత్సవాలు

గణనాథుని దర్శించుకున్న తెలంగాణ జన సమితి అధ్యక్షుడు నీరుడి స్వామి

గజ్వేల్: 22సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి):

గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు కోట మైసమ్మ వద్ద సుభాష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణనాథుని నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.మంగళవారం తెలంగాణ జన సమితి పార్టీ



అధ్యక్షుడు నీరుడి స్వామి గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవభక్తితో పాటు సేవా కార్యక్రమాలకు యువత ముందుకు రావాలని కోరారు. సుభాష్ యూత్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.గణనాథుని అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నీరుడి కుమార్,నీరుడి శ్రీను,పాములపర్తి స్వామి,చంటి ప్రవీణ్ కుమార్,నీరుడి సంపత్,కప్ప నవీన్,నీరుడి తేజ,నీరుడి రిత్విక్,సుభాష్ యూత్ సభ్యులు,1వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ శోభాయాత్రకు పటిష్ట బందోబస్తు

డీజేలకు అనుమతి లేదు.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : సీఐ రవికుమార్

గజ్వేల్: 22సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి):

గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు గజ్వేల్ పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ రవికుమార్ తెలిపారు. మున్సిపల్,విద్యుత్,ఫైర్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.గజ్వేల్ పరిధిలో 244 గణేష్ విగ్రహాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి జియో ట్యాగింగ్ చేసినట్లు తెలిపారు. శోభాయాత్ర, నిమజ్జనాన్ని సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. శోభాయాత్రల్లో డీజేలకు అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉత్సవ కమిటీలు,మండపాల నిర్వాహకులు, యువత,మతపెద్దలతో శాంతి సమావేశాలు నిర్వహించి ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకునేలా అవగాహన కల్పించినట్లు తెలిపారు.సోషల్ మీడియాలో రెచ్చగొట్టే,వివాదాస్పద పోస్టులు, వదంతులు ప్రచారం చేయవద్దని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. నిమజ్జనం సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రదేశాల్లోనే విగ్రహాలను నిమజ్జనం చేయాలని,ఈత రాని వారు నీటిలోకి దిగరాదని, చిన్నారులను ఒంటరిగా నీటి ప్రాంతాలకు పంపవద్దని సూచించారు. వాహనాలపై పరిమితికి మించి ప్రయాణించరాదని,మద్యం సేవించి శోభాయాత్రలో పాల్గొనడం లేదా వాహనాలు నడపడం చేయరాదని తెలిపారు.ప్రజలు పరస్పరం సహకరించుకుంటూ మతసామరస్యాన్ని కాపాడాలని, పోలీసుల సూచనలు పాటిస్తూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా,సురక్షితంగా నిర్వహించుకోవాలని సీఐ రవికుమార్ కోరారు.



ఘనంగా జర్నలిస్టు నేత బండారు యాదగిరి జన్మదిన వేడుకలు.

సేవా స్ఫూర్తిని చాటిన జర్నలిస్టుల రక్తదాన శిబిరం

- బండారు యాదగిరి జన్మదినం సందర్భంగా భారీగా తరలివచ్చిన జర్నలిస్టులు

- అభినందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు



సంగారెడ్డి ప్రతినిధి 22(ప్రజా కలం): సంగారెడ్డి తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం సంగారెడ్డి ఐబీలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. సంగారెడ్డి జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ పాండు, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, జెడ్పీ సీఈవో జానకి రెడ్డి, జిల్లా యువజన సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంతకిషన్ తదితరులు రక్తదాన శిబిరం నిర్వహణను అభినందించారు.

ఈ సందర్భంగా బండారు యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం సంఘం నిరంతరం పనిచేస్తోందన్నారు. గ్రామీణ జర్నలిస్టుల బస్‌పాస్‌లు, ఇళ్ల స్థలాలు తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కే. ఫైసల్ మార్గ నిర్దేశంలో శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు ఫైసల్ మాట్లాడుతూ సంగారెడ్డితో పాటు పటాన్‌చెరు, జహీరాబాద్, సదాశివపేట, అందోల్, హత్నూర, నారాయణఖేడ్ ప్రాంతాల నుంచి జర్నలిస్టులు తరలివచ్చారని పేర్కొన్నారు. వార్తా సేకరణతో పాటు సామాజిక సేవలోనూ జర్నలిస్టులు ముందుండాలని అన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంతకిషన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ శ్రీహరి, బీజేపీ సీనియర్ నేత జగన్ యాదగిరిని శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనాథ్, మల్లేష్, కిషోర్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉలువల రాజు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్, చిన్న మధ్యతరహా పత్రికల సంఘం అధ్యక్షుడు సిద్ధిక్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ చవాన్, కోశాధికారి లక్ష్మణ్, సిరి దినపత్రిక సీఈవో శివశంకరరావు, రథసారథి దినపత్రిక సీఈవో సంతోష్ గౌడ్ పాల్గొన్నారు. సదాశివపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు హాజీ, పటాన్‌చెరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నరసింహ, ప్రధాన కార్యదర్శి యాదగిరి, పుల్కల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మల్లేశం, జిల్లా కార్యవర్గ సభ్యుడు శివన్న జైన్, ఇర్షన్, జరా సంఘం మహేష్‌తో పాటు కొంపల్లి విద్యాసాగర్, మ్యాడమ్ రాధాకిషన్, పుల్లూరి ప్రకాష్, కుందారం రాజయ్య, మనోహర్, ఆమెటి మహేందర్, దాచేపల్లి రవీందర్, పుర్ర రాములు, జోగన్నగారి యాదగిరి, సాహితీ స్కూల్ రవికుమార్ బుస్సా శ్రీనివాస్, రాచర్ల ప్రసాద్, కె.చంద్రశేఖర్, మాణిక్ ప్రభు ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆమెటి కృష్ణ, సదాశివపేట జయరాములు గుప్తా తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కూన వేణు యాదగిరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



మాజీ కౌన్సిలర్ జాపాల భావనా సుధాకర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

- భారీ సంఖ్యలో ఉత్సాహంగా ముగ్గుల పోటీలో పాల్గొని ముగ్గులు వేసిన మహిళలు

- వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ముగ్గులు వేసిన మహిళలు

- ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతుల ప్రదాత జాపాల భవనా సుధాకర్

- ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీ నిర్వహించి బహుమతులు ప్రధానం చేస్తున్న

- తుక్కుగూడ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జాపాల భవనా సుధాకర్



మహేశ్వరం, సెప్టెంబర్ 22 (ప్రజా కలం):

తుక్కుగూడ మున్సిపాలిటీ వరిధిలో మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు, మన తెలుగు సంప్రదాయాన్ని కాపాడేందుకు తుక్కుగూడ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జాపాల భవనా సుధాకర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం నాడు నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలకు మహిళల నుండి అనూహ్య స్పందన లభించింది. భారీ సంఖ్యలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనా త్మకతతో అందమైన, ఆకర్షణీయమైన రంగురంగుల ముగ్గులను వేశారు. ఉదయం నుండి వర్షం కురుస్తున్నప్పటికీ, మహిళలు ఏ మాత్రం వెనకడుగు వేయ కుండా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎంతో ఉత్సాహంతో ముగ్గులు వేసి తమ ప్రతిభను చాటుకో వడం విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ జాపాల భవనా సుధాకర్ మాట్లాడుతూ, మహిళలను చైతన్యవంతం చేయడం, మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం ఇలాంటి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని, వారిలో దాగి ఉన్న కళను ప్రోత్సహించడమే తమ లక్ష్యమని తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీలో అత్యంత అందంగా ముగ్గులు వేసిన విజేతలకు జాపాల భవనా సుధాకర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమ తులతో పాటు పలువురికి కన్సోలేషన్ బహుమతులు కూడా అందజేశారు.ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ముగ్గుల పోటీలను నిర్వహించి మహిళలకు బహుమతులు అందజేస్తూ ప్రోత్సహిస్తున్న తుక్కుగూడ మాజీ కౌన్సిలర్ జాపాల భవనా సుధాకర్ ను స్థానిక మహిళలు, ప్రజలు అభినం దించారు. ఈ కార్యక్రమంలో నార్ల కంటి బాలరాజు, అంబోజీ రమేష్, భాస్కర్ రెడ్డి,రాంబాబు శ్రీకాంత్, జగదీష్, నవీన్,సిద్ధూ,కార్తీక్, రాజు,అరుణ్, తరుణ్, బబ్లు, క్రిష్, సాయి,వరుణ్, నరసింహ పెద్ద సంఖ్యలో మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



గురువులకు ఘన గౌరవం

100 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం..

పటాన్‌చెరు, సెప్టెంబర్ 22 (ప్రజా కలం) ప్రతినిధి

ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం,విద్యార్థులకు నాణ్యమైన విద్య,మత్తు పదార్థాల నివారణ లక్ష్యంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో



గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు.కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ పాండు, జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి హాజరయ్యారు. పాండు మాట్లాడుతూ,నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని,భావిభారత పౌరులను తీర్చిదిద్దే బాధ్యత వారిదేనని తెలిపారు. 25 ఏళ్లుగా గురుపూజోత్సవాలు నిర్వహిస్తున్న గూడెం మహిపాల్ రెడ్డిని అభినందించారు.రోహిణి ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే మత్తు పదార్థాల దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల గురువులకు పాదాభివందనం ప్రదర్శన ఆకట్టుకోగా, ఎమ్మెల్యే రూ.26 వేల నగదు బహుమతి అందించారు. కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

బ్యాంక్ కాలనీకి కొత్త కమాన్..

- రూ.1.50 లక్షలతో నిర్మాణం.. కాటా శ్రీనివాస్ గౌడ్ ప్రారంభం..

పటాన్‌చెరు, సెప్టెంబర్ 22 (ప్రజా కలం) ప్రతినిధి

బీరంగూడ డివిజన్ బ్యాంక్ కాలనీ ఫేస్-1లో కాలనీవాసుల కోరిక మేరకు సుమారు రూ.1.50 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన కమాన్‌ను పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు.



కమాన్ నిర్మాణానికి అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి దాతలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ శశిధర్ రెడ్డి చేపడుతున్న ప్రజాసేవా కార్యక్రమాలను అభినందించారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు కొనసాగించడం అభినందనీయమన్నారు. శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. బీరంగూడ డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రజల అవసరాలే లక్ష్యంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు..

బీరంగూడలో తొమ్మిదో రోజు ఘనంగా ఉత్సవాలు

నందారం నరసింహాగౌడ్ ప్రత్యేక పూజలు, అన్నదానం..

పటాన్‌చెరు, సెప్టెంబర్ 22 (ప్రజా కలం) ప్రతినిధి

బీరంగూడ డివిజన్‌లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు తొమ్మిదో రోజు భక్తిశ్రద్ధలు,ఆధ్యాత్మిక శోభ మధ్య ఘనంగా కొనసాగాయి. పలు కాలనీల్లో గణనాథుల మండపాలను విద్యుత్ దీపాలు, పుష్పాలతో అలంకరించి భారీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ వేడుకలకు అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ ఉపాధ్యక్షుడు నందారం నరసింహాగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు, హారతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం పంపిణీ చేశారు. వినాయక ఉత్సవాలు కులమతాలకు అతీతంగా ప్రజలను ఏకం చేసే గొప్ప సాంస్కృతిక వేదికలని నందారం నరసింహాగౌడ్ తెలిపారు. యువత, కాలనీవాసులు ఐక్యంగా ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు, స్థానిక నాయకులు, మహిళలు, యువత పాల్గొన్నారు. భక్తుల జయజయధ్వానాలతో బీరంగూడ పరిసరాలు ఆధ్యాత్మిక సందడిగా మారాయి..



జంగం బాలరాజు సంస్మరణ సభలో దళిత నాయకుల ఘన నివాళి



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబరు 22:

రిటైర్డ్ డిప్యూటీ తహసీల్దార్, ప్రముఖ దళిత నాయకుడు దివంగత జంగం బాలరాజు సంస్మరణ సభ ఆర్మూర్ పట్టణంలోని ఎస్.వి. కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం ఘనంగా జరిగింది. దళిత ఐక్య సంఘటన (డిఐఎస్) ఆర్మూర్ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభకు నియోజకవర్గంలోని పలువురు ప్రముఖులు, దళిత సంఘాల నాయకులు భారీగా తరలివచ్చారు.

సభ ప్రారంభానికి ముందు విచ్చేసిన అతిథులు బాలరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సంఘం ప్రముఖులు మాట్లాడుతూ.. గత నెల 14న అనారోగ్యంతో కన్నుమూసిన బాలరాజు సామాన్య ప్రజల కోసం, దళితుల హక్కుల కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడని కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగిగా విధి నిర్వహణలో ఉంటూనే, మహారాష్ట్రలో 'ఎస్సీ పరిరక్షణ ఫోరం' ద్వారా సేవలందించారని గుర్తుచేశారు. 1993లో దళిత ఐక్య సంఘటన (డిఐఎస్) అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి, ఆర్మూర్ సిటీలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటులో, తన స్వగ్రామంలో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టాపనలో కీలక పాత్ర పోషించారని స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో సభాధ్యక్షత వహించిన ఎం. కోటేశ్వర్, వ్యాఖ్యాతగా వ్యవహరించిన జంగం అశోక్‌లతో పాటు ప్రముఖులు ఎల్.టి. కుమారస్వామి, పింజ బోజన్న, అడ్వకేట్ జీ.జీ. రామ్, తెడ్డు నర్సయ్య, కోక్కర భూమన్న, సి.ఎచ్. గంగాధర్, పి. శివరాజ్, ఇత్వార్పేట్ లింగం, జంగం పృథ్వీరాజ్, మాలజీ తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం బాలరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి దళిత సమాజం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

పాలెం జెడ్పీ హైస్కూల్‌లో 'ఏక్ పేడ్ మా కే నామ్'

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 22

మోర్తాడ్ మండలం పాలెం గ్రామ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమాన్ని ఘనంగా



నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామ ప్రథమ పౌరురాలు, సర్పంచ్ పలిగిరి రాధా రవి, ప్రధానోపాధ్యాయులు వేణుగోపాలరావు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు మరియు విద్యార్థులు కలిసి పాఠశాల ఆవరణలో 25 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాధా రవి మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటికి క్రమం తప్పకుండా నీరు పోసి సంరక్షించాల్సిన బాధ్యతను తీసుకోవాలని కోరారు. చెట్ల ద్వారానే మనకు జీవనాధారమైన ఆక్సిజన్, ఫలాలు, పుష్పాలు మరియు చల్లని నీడ లభిస్తాయని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మహేష్ కుమార్, కారోబార్లు అబ్బుల శ్రీనివాస్, పలిగిరి ప్రవీణ్, గ్రామస్తులు ఓరమ్మ, చిన్నక్క మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



మేడిపల్లిలో ఏఐఎస్ఎఫ్ మండల మహాసభ

మేడిపల్లి సెప్టెంబర్ 22(ప్రజాకలం న్యూస్)

ఏఐఎస్ఎఫ్ మేడిపల్లి మండల మహాసభ మంగళవారం ఉప్పల్ డిపో ఏఐఎస్ఎఫ్ కార్యాలయం వద్ద జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ. అస్వర్,సిపిఐ మేడిపల్లి మండల కర్యదర్శి రచ్చ కిషన్ పాల్గొన్నారు. అనంతరం నూతన కౌన్సిల్ ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శ్రీకాంత్,కార్యదర్శి గా అరవింద్, ఉపాధ్యక్షులుగా వెంకట్, సహాయ కార్యదర్శి గా హర్షవర్ధన్ కోశాధికారిగా శివమణి ఎన్నికయ్యారు.

రాయపోల్ నూతన ఎంపీడీవోగా నరేందర్ రెడ్డి బాధ్యతలు.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 22.



సిద్దిపేట జిల్లా రాయపోల్ ఎంపీడీవో నరేందర్ రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తానని నరేందర్ రెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, ప్రజల సహకారంతో మండలాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రజలకు సక్రమంగా అందేలా సమన్వయంతో పనిచేస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ పట్టణంలో సెప్టెంబర్ 24 నుండి 26 వరకు గణేష్ నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ డైవర్షన్ : పోలీస్ కమిషనర్ వెల్లడి



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 22: ఇందుమూలంగా నిజామాబాద్ పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా తేదీ 24-9-2026 ఉదయము 11 గంటల నుండి 26-09-2026 ఉదయం 11 వరకు పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ఉత్సవాలు జరుగుచున్నం దున కొన్ని ప్రాంతాలలో వాహనాలను దారి మళ్లింపు చేయడమైనది. హైదరా బాదు నుండి నిజామాబాద్ వచ్చే ఆర్టీసీ బస్సులు మరియు ఇతర వాహనాలు : హైదరాబాదు నుంచి నిజామాబాద్ వచ్చి వెళ్లే వాహనాలు మరియు ఆర్టీసీ బస్సులు ముఖ్యంగా మాధవ నగర్ బైపాస్, కంటేశ్వర్ బైపాస్, రైల్వే అండర్ పాస్, ఎన్టీఆర్ చౌరస్తా,హా రైల్వే స్టేషన్ గుండా ఆర్టీసీ బస్టాండ్ చేరుకోవాలి.

బోధన్ వెళ్లే మరియు వచ్చే ఆర్టీసీ బస్సులు మరియు ఇతర వాహనాలు : ముఖ్యంగా బోధన్ వచ్చి వెళ్లే వాహనాలు మరియు ఆర్టీసీ బస్సులు, అర్షపల్లి చౌరస్తాలో ఎడమవైపు తిరిగి, బైపాస్ గుండా ప్రయాణిస్తూ కొత్త కలెక్టరేట్, హౌకంటేశ్వర్ బైపాస్, హౌరైల్వే అండర్ పాస్, ఎన్టీఆర్ చౌరస్తా నుండి బస్టాండ్ చేరుకోవాలి మరియు తిరిగి ఇదే దారిలో బోధన్ కు వెళ్లాలి.

ఆర్మూర్ వైపు నుండి నిజామాబాద్ బస్టాండ్ మరియు ఇతర ప్రాంతాలకు వచ్చి వెళ్లే వాహనాలు : ముఖ్యంగా హౌఆర్మూర్ వైపు నుండి నిజామాబాద్ బస్టాండు మరియు ఇతర ప్రాంతాలకు వచ్చి వెళ్లే వాహనాలు కంటేశ్వర్ బైపాస్ చౌరస్తా వరకు చేరుకొని అక్కడి నుండి నేరుగా రైల్వే అండర్ పాస్ మరియు ఎన్టీఆర్ "టీ" జంక్షన్ వద్ద కుడి వైపుకు తిరిగి, రైల్వే స్టేషన్ ముందరి నుండి బస్టాండ్ చేరుకోవాలి మరియు ఇదే దారిని ఉపయోగిస్తూ ఆర్మూర్ వైపు తిరిగి వెళ్ళవచ్చు. బాన్సువాడ మరియు వర్ని వైపు నుంచి వచ్చి వెళ్లే ఆర్టీసీ బస్సులు మరియు ఇతర వాహనాలు: ముఖ్యంగా బాన్సువాడ మరియు వర్ని వైపు నుండి వచ్చి తిరిగి వెళ్లే ఆర్టీసీ బస్సు మరియు ఇతర వాహనాలు నిజామాబాద్ లోని వర్ని చౌరస్తా వరకు చేరుకొని అక్కడి నుండి కుడి వైపుకు తిరిగి ఆర్.ఆర్ చౌరస్తా గుండా పులాంగ్ చౌరస్తా, ఎల్లమ్మ గుట్ట చౌరస్తా, కోర్ట్ చౌరస్తా, ఎన్టీఆర్ చౌరస్తా నుండి రైల్వే స్టేషన్ ముందర నుండి బస్టాండ్ చేరుకోవాలి మరియు ఇదే దారిని ఉపయోగించి తిరిగి వెళ్లాలి. భారీ వాహనాలకు ముఖ్యమైన సూచన భారీ వాహనాలు ఎట్టి పరిస్థితిలో 24వ తారీకు ఉదయం 11 గంటల నుండి 26వ తారీకు ఉదయం 11 గంటల వరకు నగరంలో ప్రవేశించరాదు. కంటేశ్వర్ రైల్వే అండర్ పాస్ ఎత్తు ముఖ్యంగా రైల్వే అండర్ పాస్ యొక్క ఎత్తు రోడ్డు నుండి 13 ఫీట్లు హౌఉన్నందున, ఇట్టి విషయాన్ని గమనించి "13 ఫీట్ల లోపల" ఉండే గణపతి విగ్రహాలు మాత్రమే కంటేశ్వర్ రైల్వే అండర్ పాస్ ఉపయోగించాలని. అదేవిధంగా 13 ఫీట్లు మించిన గణపతి విగ్రహాలు13 ఫీట్లు మించిన గణపతి విగ్రహాలు ముఖ్య శోభాయాత్ర అనగా రథము వెళ్ళిన తరువాత రైల్వే ఫ్లైఓవర్ను ఉపయోగించుకొని వెళ్లాలి. కావున నిజామాబాద్ పట్టణ ప్రజలు ఇట్టి విషయాన్ని గమనిస్తూ తమరి యొక్క ప్రయాణాలు కొనసాగించాలని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్. వారి విజ్ఞప్తి.

విద్యార్థినిపై వేధింపుల ఆరోపణలు.....!

విజయ్ హైస్కూల్‌పై విచారణకు డిమాండ్...!

ఫీజుల పేరుతో ఇబ్బందులు.. క్లాస్‌లో కొట్టడం, అవమానించడం జరిగిందంటూ తల్లిదండ్రుల ఆరోపణలు...!

ఇప్పటికే షోకాజ్ నోటీసు.. పాఠశాల యాజమాన్యం వివరణపై ఉత్కంఠ.....



నిజామాబాద్, సెప్టెంబర్ 22: (ప్రజా కలం ప్రతినిధి)

మామిడిపల్లిలోని విజయ్ హైస్కూల్‌లో 4వ తరగతి చదువుతున్న విద్యార్థినిని ఫీజుల విషయంలో, పాఠశాల నిర్వహణలో భాగంగా వివిధ రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ ఆమె తల్లిదండ్రులు ఆరోపించడం ఆర్మూర్‌లో చర్చనీయాంశంగా మారింది. విద్యార్థినిపై ఉపాధ్యాయురాలు చేయిచేసుకున్నారని, హోంవర్క్ చేయలేదనే కారణంతో విద్యార్థులను క్లాస్ బయట నిలబెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. గత విద్యా సంవత్సరంలో కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా ఫీజు చెల్లించడంలో కొంత ఆలస్యం జరిగిందని, ఈ నేపథ్యంలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో కూడా తమ కుమార్తెను పాఠశాల నుంచి పంపించాలనే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం ఫీజుల విషయంలో ఒత్తిడి చేస్తున్నట్లు తల్లిదండ్రులు ఆరోపించినట్లు సమాచారం.

ఆడుకుంటున్న సమయంలో చెంపదెబ్బ కొట్టారంటూ....

విద్యార్థులు ఆడుకునే సమయంలో ఉపాధ్యాయురాలు తమ కుమార్తెను చెంపపై కొట్టడంతో ఆమె కిందపడిపోయిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అలాగే హోంవర్క్ పూర్తి చేయని విద్యార్థులను క్లాస్ బయట నిలబెట్టడం, కొట్టడం, ఈ విషయాలను తల్లిదండ్రులకు చెబితే మరింతగా శిక్షిస్తామని బెదిరించడం వంటి ఘటనలు జరుగుతున్నాయని పలువురు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నట్లు తెలుస్తోంది.

ఫీజులు సకాలంలో చెల్లించాలంటూ విద్యార్థులపై ఒత్తిడి చేయడం, ఫీజు చెల్లింపులో ఆలస్యం జరిగితే పాఠశాల బయట నిలబెట్టడం వంటి చర్యలు జరుగుతున్నాయని కొందరు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

విద్యార్థుల ఆరోగ్య సమస్యల విషయంలో కూడా పాఠశాల సిబ్బంది తగిన విధంగా స్పందించడం లేదని మరికొందరు తల్లిదండ్రులు ఆరోపించినట్లు సమాచారం.

పాఠశాల బ్రాండ్ డబ్బున్నవాళ్లే చదవాలి

విజయ్ హైస్కూల్ ఒక బ్రాండ్ అని, అధిక ఆర్థిక స్థోమత ఉన్న విద్యార్థులే చదవాలని, సాధారణ కుటుంబాల పిల్లలు పాఠశాలకు రావద్దనే విధంగా కొందరు తల్లిదండ్రులతో మాట్లాడుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

ఫీజులు చెల్లించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థుల కుటుంబాలపై ఒత్తిడి చేయడం, విద్యార్థుల ముందే తల్లిదండ్రులను అవమానించే విధంగా మాట్లాడటం సరికాదని పలువురు తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు.

తల్లిదండ్రులను అవమానించడం...!

ఇటీవల నాలుగో తరగతి విద్యార్థినికి టీషర్ట్, ఇతర పాఠశాల సామగ్రికి సంబంధించిన డబ్బులు తీసుకురావాలని ఒత్తిడి చేయడం, క్లాస్ బయట నిలబెట్టడం, మానసికంగా ఇబ్బందులకు గురిచేశారంటూ తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై పాఠశాల యాజమాన్యాన్ని వివరణ కోరేందుకు వెళ్లినప్పుడు ప్రిన్సిపాల్ అందుబాటులో లేరని చెప్పి తల్లిదండ్రులను వెనక్కి పంపించారని వారు ఆరోపిస్తున్నారు.

విద్యాశాఖ దృష్టికి ఫిర్యాదు.. షోకాజ్ నోటీసు

ఈ వ్యవహారంపై విద్యార్థిని తల్లి ఇప్పటికే ఆర్మూర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఫిర్యాదు నేపథ్యంలో మండల విద్యాశాఖ అధికారి విజయ్ హైస్కూల్ యాజమాన్యానికి షోకాజ్ నోటీసు జారీ చేసి, ఆరోపణలపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

పాఠశాలలో విద్యార్థులపై మానసికంగా వేధింపులు జరిగాయా? ఫీజుల వసూళ్ల విషయంలో నిబంధనలు ఉల్లంఘించారా? విద్యార్థినిపై ఉపాధ్యాయులు చేయిచేసుకున్నారనే ఆరోపణల్లో వాస్తవమెంత? వంటి అంశాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

అయితే, విద్యార్థిని మరియు తల్లిదండ్రులు చేసిన ఆరోపణలు ప్రస్తుతం నిజాలు గానే ఉన్నాయి. పాఠశాల యాజమాన్యం ఇచ్చే వివరణ, విద్యాశాఖ విచారణలో తేలే అంశాల ఆధారంగానే తదుపరి చర్యలు ఉండనున్నాయి.

విద్యార్థులను తప్పుదోవ పట్టించడం...

ఏది ఏమైనాప్పటికీ పాఠశాల యజమాన్యం ప్రవర్తించే విధానం సరిగా లేదని పలువురు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు విమర్శించుకుంటున్నారు. విద్యార్థులకు చదువులు చెప్తారని అనుకున్నాము గాని ఫీజుల విషయంలో ఎప్పుడు కూడా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం ఫీజులు కట్టని యెడల తల్లిదండ్రులు చెప్పే మాటలను పట్టించుకోవద్దని ఇంట్లో గొడవ పెట్టి మరి స్కూల్ కి ఫీజులు కట్టాలని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రేరేపించడం సరైన పద్ధతి కాదని తల్లిదండ్రులు విమర్శించుకుంటున్నారు.

మార్కెట్ చూసి.. పంట వేయండి!

- కూరగాయల సాగుతో నిరంతర ఆదాయం: కలెక్టర్



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబరు 22 (ప్రజా కలం ప్రతినిధి) : మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలను సాగు చేస్తే రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. సిరిసిల్ల మున్సివల్ వరిధిలోని పెద్దబోనాలలో రైతు కాశెట్టి మల్లయ్య నాలుగు ఎకరాల్లో సాగు చేస్తున్న కూరగాయల తోటను మంగళ వారం ఆమె పరిశీలించారు.ఎల్‌నినో ప్రభావంతో వరి సాగును విరమించి వంకాయ, మిరప, కాకరకాయ తదితర కూరగాయలను సాగు చేస్తున్న మల్లయ్యను కలెక్టర్ అభినందించారు. వంకాయ సాగులో మొక్కలు నాటిన 45 రోజుల నుంచే దిగుబడి ప్రారంభమై సుమారు ఆరు నెలలపాటు ప్రతి వారం పంట చేతికి వస్తుందని తెలిపారు. కూరగాయలు, ఆకుకూరల సాగుతో రైతులకు నిరంతర ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు.రైతులు ఉద్యానవన శాఖ అధికారుల సూచనలతో కూరగాయలు, పండ్ల తోటలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అష్టల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్‌బాబు, తహసీల్దార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



మండలంలో ఘనంగా పోషణ మాసం

శ్రీమంత కార్యక్రమంలో పాల్గొన్న మండలాధికారులు, ప్రజా ప్రతినిధులు

బొమ్మలరామారం,సెప్టెంబర్ 22 (ప్రజా కలం)

పోషణ్ అభియాన్ పోషణ మాసం సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల లెవెల్ ప్రోగ్రాం మంగళవారం రోజున నిర్వహించారు ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసంతో పాటు తల్లులకు పోషకాహారం పై అవగాహన తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహారం,ఆరోగ్యం విషయంలో అధికారులు సలహాలు,సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ రాధ,ఎంపీడీవో శ్యామల, సిడిపిఓ శైలజ, సూపర్వైజర్ లు పుష్ప,లలిత,భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అద్దమడుగు రాజేష్ పైలెట్ , బొమ్మలరామారం గ్రామ సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్,ఉపసర్పంచ్ జంగయ్య వార్డు సభ్యులు బాల్ నరసింహ,నవీన్ మండలంలోని అంగన్వాడీ టీచర్ లు,గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు





దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలి

కురుమల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

హైదరాబాద్, సెప్టెంబర్ 22 (ప్రజా కలం) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎమ్మెల్సీ,తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం చైర్మన్ ఎగ్గే మల్లేశం,తెలంగాణ రాష్ట్ర రోడ్లుఁభవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి తో కలిసి ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా కురుమల ఆరాధ్య నాయకుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య గారి 100వ జయంతి సందర్భంగా విగ్రహాన్ని హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరినట్లు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు.అదేవిధంగా కురుమ సామాజిక వర్గం అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రత్యేకంగా కురుమల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు.ఈ అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, దొడ్డి కొమురయ్య గారి విగ్రహం ఏర్పాటుతో పాటు కురుమల కార్పొరేషన్‌ను తప్పకుండా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు. కురుమ సమాజం అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.

మల్కాజిగిరిలో 23 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం

- ఇద్దరు నిందితుల అరెస్టు..

- రూ.2.76 లక్షల విలువైన వస్తువులు స్వాధీనం

మల్కాజిగిరి, సెప్టెంబరు 22 (ప్రజా కలం ప్రతినిధి): మల్కాజిగిరి రైల్వే స్టేషన్ సమీపంలో ఎండీఎంఏ విక్రయిస్తున్న ఇద్దరిని మల్కాజిగిరి జోన్ ఎస్ఓటీ, మల్కాజిగిరి పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 23 గ్రాముల ఎండీఎంఏ, రెండు సెల్‌ఫోన్లు, రూ.5,600 నగదు, ఒక హ్యాండ్‌బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాటి మొత్తం విలువ సుమారు



రూ.2.76 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన మహావీర్ సింగ్ (28), లక్ష్మణ్ సింగ్ రాయ్‌పురోహిత్ (45) స్నేహితులు. మహావీర్ సింగ్ సులభంగా డబ్బు సంపాదించేందుకు మాదకద్రవ్యాల విక్రయానికి పాల్పడుతున్నట్లు, లక్ష్మణ్ సింగ్ వినియోగదారుడిగా ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ నుంచి ఎండీఎంఏను తీసుకువచ్చి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు.

సెప్టెంబరు 21న అందిన సమాచారం మేరకు మల్కాజిగిరి రైల్వే స్టేషన్ సమీపంలోని 'నీమ్ ట్రీ' వద్ద ఇద్దరు అనుమానితులు వేచి ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మధ్యవర్తుల సమక్షంలో తనిఖీ చేయగా హ్యాండ్‌బ్యాగ్‌లో పాలిథిన్ కవర్లలో దాచిన ఎండీఎంఏ గుర్తించారు. దానిని పరిశీలించగా 23 గ్రాములుగా తేలినట్లు పోలీసులు తెలిపారు.

దర్యాప్తులో మహావీర్ సింగ్‌కు జోధ్‌పూర్‌కు చెందిన కుల్దీప్ ఎండీఎంఏ సరఫరా చేస్తున్నట్లు, కోకాపేట్‌కు చెందిన మరో వినియోగదారు కైలాష్ కూడా ఈ వ్యవహారంలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కుల్దీప్, కైలాష్ ప్రస్తుతం పరారీలో ఉన్నారని, వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

వాసవీ మాత ఆలయంలో ఘనంగా 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం

మల్కాజిగిరి, సెప్టెంబరు 22 (ప్రజా కలం ప్రతినిధి): మల్కాజిగిరి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మల్కాజిగిరిలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గత నాలుగు రోజులుగా ఆలయంలో ప్రతిరోజూ సుందరకాండ పారాయణం నిర్వహిస్తూ భక్తులను ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వాములను చేశారు. నాలుగు రోజుల ఆధ్యాత్మిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా మంగళవారం 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.



పాత్రికేయునికి దక్కిన అరుదైన గౌరవం

-జర్నలిస్ట్ చేకూర్తి నవీన్ పటేల్ కూ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు

- సామాజిక సేవలు, పాత్రికేయా రంగంలో చేస్తున్న సేవలనూ గుర్తించి అందజేత

- హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియం లో అవార్డు అందుజేత



రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 22 (ప్రజా కలం ప్రతినిధి) :
వేములవాడ ప్రాంత నివాసి జర్నలిస్టు చేకూర్తి నవీన్ పటేల్ కూ అరుదైన గౌరవం లభించింది సామాజిక సేవలు చేస్తూ పాత్రికేయ రంగంలో చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించి వారికి హైదరాబాద్ రవీంద్ర భారతి మెయిన్ అడిటోరియం లో ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు అందజేశారు. గత ఐదు సంవత్సరాల నుండి సామాజిక సేవలు చేస్తున్నందుకు పాత్రికేయ రంగంలో చేస్తున్న సేవల నూ గుర్తించి వారికి ఈ అవార్డు అందజేశారు.జర్నలిస్ట్ చేకూర్తి నవీన్ పటేల్ కూ ఈ అవార్డు రావడం పట్ల పలు జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. అలాగే వారి స్నేహితులు, కుల బందావులు వారు మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి

- అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి న్యాయం చేయాలి


-జిల్లా కలెక్టర్‌కు టీజేఏ నాయకుల వినతి.

సంగారెడ్డి సెప్టెంబర్ 22 (ప్రజా కలం):

సంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) నాయకులు కోరారు. ఈ మేరకు టీజేఏ జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్ సార్, మరియు రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరంపల్లి అశోక్ అధ్యక్షతన టీజేఏ నాయకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. సమాజం కోసం నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి: సిద్దిక్ అహ్మద్

టీజేఏ జిల్లా అధ్యక్షులు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మహ్మద్ సిద్దిక్ అహ్మద్



మాట్లాడుతూ జర్నలిస్టులు తమ వృత్తి బాధ్యతల్లో భాగంగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తున్నారని అన్నారు. ప్రజలకు సంబంధించిన అనేక సమస్యలు జర్నలిస్టుల ద్వారా వెలుగులోకి వచ్చి పరిష్కారానికి నోచుకుంటున్నాయని తెలిపారు. అయితే జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక పరిస్థితులు, నివాస సమస్యలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టుల జాబితాను రూపొందించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు.

ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి: ఖలీల్ సాబ్

టీజేఏ రాష్ట్ర కార్యదర్శి ఖలీల్ సాబ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను ప్రభుత్వం ప్రాధాన్యతతో పరిశీలించాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించే అంశంపై ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సానుకూలంగా స్పందించాలని ఇండ్ల స్థలాల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న జర్నలిస్టులకు ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని, జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

విజ్ఞప్తి చేశారు.

జర్నలిస్టుల సంక్షేమానికి అవసరమైన చర్యలను చేపట్టడంతో పాటు, అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని కోరారు.

వర్కింగ్ జర్నలిస్టులకు భరోసా కల్పించాలి.

టీజేఏ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరంపల్లి అశోక్ మాట్లాడుతూ..

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను దశలవారీగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.

ఇండ్ల స్థలాల సమస్య జర్నలిస్టుల కుటుంబాలకు సంబంధించిన ముఖ్యమైన అంశమని, అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వ నిబంధనల మేరకు న్యాయం జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ ముజహిద్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. మహిపాల్ రెడ్డి, ఎం. అశోక్ బాబు, కార్యవర్గ సభ్యులు ఆహేద్ పటేల్, ఎం. చంద్రారెడ్డి, రామకృష్ణ, కాళీలుద్దీన్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులు ప్రతి ఉద్యోగ , ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో జరిగిన జాబ్ డ్రైవ్ ఇంటర్వ్యూలు

ఐక్యత పౌండేషన్ చైర్మన్ ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 22,ప్రజా కలం

తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో జరిగిన జాబ్ డ్రైవ్ ఇంటర్వ్యూ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐక్యత పౌండేషన్ చైర్మన్ ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ ఇంటర్వ్యూ కు కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా వెల్దండ మండలం నుండి ఎనిమిది (8) మంది , కల్వకుర్తి మండలం నుండి ఇద్దరు(2) , ఆమనగల్ మండలం నుండి ఆరు (6)మంది మాడ్గుల మండలం నుండి ఇద్దరు (2), కడ్తాల్ మండలం నుండి ఇద్దరు (2) మొత్తం ఇరవై (20) మంది నిరుద్యోగ యువత



హాజరయ్యారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా జాబ్ డ్రైవ్‌లు నిరంతరంగా కొనసాగుతాయన్నారు.ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతకు అందుబాటులోకి వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని పిలుపునిచ్చారు.

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. అర్హత, నైపుణ్యాలకు అనుగుణంగా లభించే అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాబ్ డ్రైవ్ కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని ఈ అవకాశాలను యువత నద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు వీర , మహేష్, శ్రీనివాస్ ఐక్యత పౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్ ఇంటర్వ్యూ కు హాజరైన నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

వినాయక మండపాల్లో మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు

మల్కాజిగిరి, సెప్టెంబరు 22 (ప్రజా కలం ప్రతినిధి): మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్లలో స్థానికంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, బి-బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, జీఎన్వీ సతీష్ కుమార్, వినోద్ యాదవ్, పిట్టల నాగరాజు, సంపత్ గౌడ్, సత్యమూర్తి, ఎస్.ఆర్. ప్రసాద్, రాందాస్, సంతోష్ ముదిరాజ్, పార్థ, ఆశ, యూసుఫ్ భాయ్, బాల్‌రాజ్ యాదవ్, గడప దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com